వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 169 విశాఖపట్నం, 16 ఏప్రియల్ 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256


## లక్ష్య సాధనకు లింగ బేధం అడ్డు కాదు : మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**అనుకున్న లక్ష్యం సాధించడానికి లింగ బేధం, అంగవైకల్యం అడ్డు కాదని ముగ్గురు హిజ్రాలు వైద్యులయ్యి నిరూపించారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. నగరంలోని శివాజీ పార్క్ సమీపంలోని శనివారం సవేరా ఫంక్షన్ హాల్ లో "హ్యాపీ ఇంటర్నేషనల్ ట్రాన్స్ జెండర్ డే" పురస్కరించుకొని సంరక్షణ సంక్షేమ సంఘం నేతృత్వంలో హిజ్రా డాక్టర్లు ప్రాచీ రాథోడ్, రూత్ జాన్ పాల్, డాక్టర్ మిత్రాలను మేయర్ ఘనంగా సత్కరించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రసంగిస్తూ లింగ వివక్షతకు గురవుతూ, ఎవరి ప్రమేయం లేకుండా హిజ్రాలు వైద్యులు కావడం అభినందనీయ మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు హిజ్రాల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి, హిజ్రా వైద్యులను సత్కరించడం, ఇంత గొప్ప సభలో తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో అసెంబ్లీలో పిన్నింటి వరలక్ష్మి హిజ్రాల సమస్యల కోసం ప్రస్తావించారని గుర్తు చేశారు. తన వంతు సహాయ సహకారాలు ఇటువంటి కార్యక్రమానికి అందిస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రముఖ వైద్యులు ప్రేమ ఆసుపత్రి చైర్పర్సన్ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ వైద్యరంగంలో ముగ్గురు హిజ్రాలు రాణించడం అరుదు అన్నారు. అసలు మెడిసిన్ చదవడం యజ్ఞం లాంటిదని, వివక్షలకు గురవుతూ వైద్యులు అయ్యారని వారిని అభినందించారు. ముగ్గురు హిజ్రా వైద్యుల్లో డాక్టర్ రూత్ జాన్ పాల్ మాట్లాడుతూ హిజ్రాగా సమాజంలో మెలగడం కష్టమని తెలిపారు. నిత్యం వేధింపులకు గురైన చదువు ఆపలేదని, ఒకటి నుండి 12 తరగతి వరకు మొదటి స్థానంలో ఉన్నానన్నారు. తనకు వచ్చిన మార్కులను బట్టి మెడిసిన్ సీటు వచ్చిందని, అన్నయ్య, కుటుంబ సహకారం ఇందుకు కారణమన్నారు. తమ కమ్యూనిటీ సహకారంతో వైద్యులమై ఉస్మానియా ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నామని, తమను అర్థం చేసుకొని రోగులు సహకరిస్తున్నారని తెలిపారు. మరో హిజ్రా వైద్యులు ప్రాచీ రాథోడ్ మాట్లాడుతూ పాఠశాల నుండి కళాశాల చదువు వరకు నిత్యం వివక్షతకు గురయ్యానన్నారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించడం జీవితంలో రెండో ప్రయాణం అని తెలిపారు. మత గ్రంథాల్లో ఎక్కడ హిజ్రాలపై వివక్షత చూపించాలని లేదని, సమాజంలో ఉండడం బాధాకరమని తెలిపారు. హిజ్రాల సమస్యల కోసం కృషి చేస్తున్నానని, మహిళల పురుషుల టాయిలెట్స్ తో పాటు హిజ్రాలు కూడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, తెలుగు రాష్ట్రాల్లో హిజ్రాలకు చదువుకునే హక్కు కల్పించాలని హైకోర్టులో పిటిషన్ వేసినట్టు వెల్లడించారు. ఇంకో హిజ్రా వైద్యులు డాక్టర్ మిత్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఆయుధమని, దాని ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని చెప్పారు. కర్ణాటక, తమిళనాడులో హిజ్రాలకు చదువుకునే హక్కు ఉందని, ఆ అవకాశాలు తెలుగు రాష్ట్రాల్లో లేకపోవడం సరికాదన్నారు. ప్రాచీన, మొగలుల కాలంలో హిజ్రాలకు ప్రాధాన్యత ఉండేదని, 1871లో భారతదేశంలోని బ్రిటిష్ ప్రభుత్వం వారిని బహిష్కరిస్తూ చట్టం చేసిందని, దానిని నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. బ్రిటన్, అమెరికాలో ఆ చట్టాన్ని రద్దు చేశారని, ఇక్కడ రద్దు చేయక పోవడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా పలువురు హిజ్రాలు వారిని ఘనంగా సత్కరించి, వారితో ఫోటోలు

(మిగతా 2లో)

## జివిఎంసి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.ఎం. సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ గా సి ఎం సాయికాంత్ వర్మ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసి లాంటి పెద్ద కార్పొరేషన్ కు కమిషనర్ గా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కమిషనర్ గా బాధ్యతలు అప్ప జెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జివిఎంసి లో మెరుగైన పాలన అందిస్తానని తెలిపారు.

అనంతరం, నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పాలనాపరమైన అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు.



మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు దాడులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది శనివార అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.నక్కపల్లి మండలం, కాగిత ఎన్.హెచ్16 రోడ్డు నందు ఎస్సై జి.శిరీష సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా, విశాఖపట్నం నుండి తుని వైపు వెళ్లే మార్గంలో ఐచర్ వ్యాన్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోతుండగా, అతనిని అదుపులోనికి తీసుకొని ఐచర్ వ్యాన్ తనిఖీ చేయగా 9 ప్లాస్టిక్ బ్యాగ్ లలో 88 కేజీల గంజాయి లభ్యమయింది, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి గంజాయి రవాణా చేస్తున్న డ్రైవర్ ను అరెస్టు చేసి, 88 కేజీల గంజాయి, ఐచర్ వ్యాన్ ను స్వాధీనం చేసుకుని, దర్యాప్తు చేస్తున్న నక్కపల్లి పోలీసులు.

సబ్బవరం మండలం, ఒమ్మివానిపాలెం గ్రామ సమీపంలో కాయిన్ గేమ్ ఆడుతున్న వారిపై ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బందితో దాడి చేసి 5గురు నిందితులను అరెస్టు చేసి, 8,960- నగదు ను స్వాధీనం చేసుకున్న సబ్బవరం పోలీసులు. కోటవురట్ల మండలం, రాజుపేట గ్రామ సమీపంలో కోతాట ఆడుతున్న వారిపై ఎస్సై నారాయణరావు సిబ్బందితో దాడి చేసి 5గురు నిందితులను అరెస్టు చేసి, 2,600

(మిగతా 2లో)

## విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె "ది పార్కు" హెూటల్ లో వాతావరణం మార్పుపై జరిగిన వర్క్ షాపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని, ముఖ్యంగా విశాఖ తీర ప్రాంతముతో పాటు పారిశ్రామిక నగరం అవడం వలన వాతావరణంలో మార్పులు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖ నగరాన్ని ట్రాన్స్ఫర్మేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టుకు ఎంపిక చేయబడిందని అందుకు యూనైటెడ్ నేషనల్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్, ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ నగరం మత్స్యకారుల గ్రామమని, కాలక్రమేణా



పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, 680 చదరపు అడుగుల కిలోమీటర్ల భూభాగం, రెండు మిలియన్ల జనాభా, 8 మండలాలు, 98 వార్డులుగా విభజించబడిందని, అంతేకాకుండా

(మిగతా 2లో)

## వివేకానంద ఆశ్రమయానికి శ్రీనుబాబు విరాళం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ అన్నారు. శనివారం ఇక్కడ పాత నగరంలోని వివేకానంద అనాధ వృద్ధుల ఆశ్రమంలో. పలువురు నిరుపేదలకు వృద్ధులకు అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమాలు నిర్వహించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జహీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు.

ఎంతోమంది అనాథలు వృద్ధులకు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు బాధ్యతగా సేవలు అందిస్తున్నాయన్నారు. అందులో వివేకానంద సంస్థ కూడా ముందు వరుసలో ఉందని నిరంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమన్నారు ఇందుకు సహకరించిన దాతలు అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు దంపతులు వివేకానంద సంస్థకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ ఈ సంస్థ కు ప్రతి ఏటా కూడా తన పరిధి మేరకు సాయమందిస్తున్నట్లుచెప్పారు. అంతేకాకుండా మంచాలు దుప్పట్లు అవసరమైన సామాగ్రి

(మిగతా 2లో)




ఆహ్వానము

రంగసాయి
రి.నెం.625/2010 నాటక సంఘం

తెలుగు నాటకరంగ దినోత్స వేడుకలు,
కందుకూరి వీరేశలింగం పంతులుగారి జయంతి
" రంగసాయి రంగస్థల పురస్కారాలు"
ఏప్రిల్ 16వ తేది ఆదివారం ఉదయం 10 గంటల నుండి

వేదిక :
రంగసాయి నాటక గ్రంథాలయం,
టి.ఎస్.ఆర్.కాంప్లెక్స్, వైభవ్ జ్యూయలరీ ఎదుట,
ద్వారకానగర్,విశాఖ.

నగర ప్రముఖులు, నాటకరంగ ప్రముఖులు, పాత్రికేయ ప్రముఖులు
ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు

" రంగసాయి రంగస్థల పురస్కార గ్రహీతలు"
శ్రీమతి యం. శివజ్యోతి, శ్రీ వర్రె నాంచారయ్య,
శ్రీ సి.వి.ఆర్.మూర్తి, శ్రీ ఇప్పిలి ఆదినారాయణ



సంస్కృతిక కార్యక్రమాలు:
శ్రీ యం.వి.సుబ్రహ్మణ్యం బృందంచే లఘు నాటిక
మరియు ఏకపాత్రాభినయ ప్రదర్శనలు

ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి
కార్యక్రమ విజయానికి
చేయుతనీయ ప్రార్థన...

యన్.యన్.ఆర్.
కార్యక్రమ రథసారధి

ఇట్లు
బాదంగీర్ సాయి,
రంగసాయి నాటక సంఘం,
విశాఖపట్నం





Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## (మొదటి పేజీ తరువాయిలు)

### లక్ష్య సాధనకు లింగ బేధం అడ్డు కాదు : మేయర్

దిగారు. సంరక్షణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి నేతృతంలో జరిగిన కార్యక్రమంలో భారతి, లయ, సౌమ్య, అరుణ, రవి, ఎల్లాజీ, అధిక సంఖ్యలో హిజ్రాలు పాల్గొన్నారు.

### విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికం

భారతదేశంలో 100 స్మార్ట్ నగరాలలో విశాఖ నగరం ఒకటని తెలిపారు. విశాఖ నగరానికి తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందని గతంలో హుద్-హుద్, గులాబ్ లాంటి తుపానుల ప్రభావాన్ని ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. విశాఖ నగరం వాతావరణానికి అనుగుణంగా మార్పు చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అందుకు పలు సంస్థలు కృషి చేయాలని ముఖ్యంగా వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా చూడాలని, ఇంకుడు గుంతలు, చెట్ల పెంపకం మొదలైనవి చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని అభివృద్ధి చెందేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ నగరంలో వాతావరణం మార్పు కొరకు అనేక ప్రాజెక్టులు చేస్తున్నారని అందులో భాగంగా సోలార్ ఎనర్జీ, ఎల్ఈడి స్ట్రీట్ లైట్, విద్యుత్ వాహనాలు, నీటి ప్రాజెక్టులు మొదలైనవి వినియోగం ద్వారా గాలిలో కార్బన్డయాక్సైడ్ ను తగ్గించుకోగలిగామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి బయాలజిస్ట్ కె చక్రవర్తి, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజనీర్ వి సుధాకర్, (ఎన్ ఐయుఏ) సభ్యులు దీపిక సిన్హా, (యుఎన్యు) సభ్యులు అనన్య రమేష్, (ఎస్ఆర్ యు) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజమణి, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు దాడులు

రూపాయలను చేసుకున్న కోటవురట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 3 కేసులు నమోదు చేసి, 4గురిని అదుపులోకి తీసుకొని, 14 లీటర్ల నాటు సారా, 2 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 28 మంది పై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మంది పై కేసులు నమోదు చేశారు.ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 60 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 620 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,30,535 రూపాయ లను విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 8 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,10,108 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,720 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబా ల తనిఖీలు నిర్వహిస్తున్నారు.గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.

పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫింగర్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు

### వివేకానంద ఆశ్రమయానికి శ్రీనుబాబు విరాళం

ఎప్పటికప్పుడు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షులు సూరాడ అప్పారావు,మక్షూద్ అహ్మద్ సీనియర్ పాత్రికేయులు ఎమ్మెస్సార్ ప్రసాదు, మదన్, ప్రసాద్, గోపీనాథ్, నగేష్ బాబు భాస్కర్, దిలీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



అనకాపల్లి sp k murali krishnaని పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా మర్యాద పూర్వకం గా శనివారం కలిసిన సీనియర్ జర్నలిస్ట్ తిలక్

### పరవాడ డీఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరవాడ డిఎస్పీ కార్యాలయంలోభారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ పి శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో అచ్చుతాపురం సిఐ వై మురళి ఎస్ఐ సన్యాసినాయుడు శేషగిరిరావు మోహన్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ది వాయిస్ ఆఫ్ ది వాయిస్ లెస్" చిత్రలేఖనం పోటీల్లో చెన్నా ప్రమోదినికి ద్వితీయ బహుమతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశానికి దిక్సూచి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏయూలోని అంబేద్కర్ చైర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "అంబేద్కర్ - ది వాయిస్ ఆఫ్ ది వాయిస్ లెస్" అనే అంశంలో చిత్రలేఖనం పోటీల్లో చెన్నా ప్రమోధినికు ద్వితీయ బహుమతి లభించింది. ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. కృష్ణ మోహన్, ఏపి హైకోర్ట్ న్యాయవాది జై ప్రకాష్ బాబు, ప్రొఫెసర్. జ్ఞానమని చేతుల మీదుగా ప్రమోధిని బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా ప్రమోధిని మాట్లాడుతూ ప్రస్తుతం తాను ఎన్.బి.ఎం. న్యాయ కళాశాలలో మూడవ సంవత్సరం ఎల్ఎల్.బి కోర్స్ చదువుతున్నానని తెలిపింది. రాబోయే రోజుల్లో " లా " డిగ్రిని పూర్తి చేసి న్యాయ స్థానం జడ్జిగా గానీ, యుపిపియస్సి పరీక్షల ద్వారా జిల్లా కలెక్టర్ గా గానీ ఉద్యోగం సాధించేందుకు సిద్ధమవుతానని తెలిపింది. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికీ తగున్యాయం చేశారన్నారు. భారత ప్రభుత్వ తొలి న్యాయ శాఖ మంత్రిగా పని చేసి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అంబెద్కర్ అని తెలిపింది. తన చిత్రలేఖనం ద్వారా అంబేద్కర్ కు పూర్వం, ఆ తరువాత ఘట్టాలను చిత్రలేఖనం లో వివరించానని తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నేరస్థుల అరెస్ట్-191 వాహనాల స్వాధీనం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 14న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరి మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 191 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 77 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 133 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 33 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1613 కేసులు నమోదు చేశారు. ఆటో వయొలేషన్ కేసులు 44 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 16 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా నగర పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకొన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఎరిన్నాంబ టెంపుల్ ప్రాంగణంలో కార్యక్రమము ఏర్పాటు చేసుకుంటాం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బి అప్పారావు గారు పాల్గొని దివ్యాంగులు అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు ముఖ్యంగా ప్రభుత్వాలు అన్ని రంగాల్లో తోడ్పాటు చేయాలని కోరారు. విద్యా వైద్యం ఉచితంగా దివ్యాంగులకు అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి సూచించారు .అదే రకంగా బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయాలి కొరినరు. తద్వార స్వయం ఉపాధి ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి జరుగును. డా. సురేష్ మీనన్ మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్ అందరికీ కూడా 6000 రూపాయలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. దివ్యాంగులకు దివ్యాంగులకు సేవా సంఘం డాక్టర్ ఎం సురేష్ మేడం తెలిపారు అదే రకంగా ఉచితంగా ఇవ్వనున్న మోటర్ ట్రై సైకిల్ ని త్వరగా అంద చేయాలి అని కోరారు. అనంతరము నిత్యవసర సరుకులన్నీ దివ్యాంగులు అందరికీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాల్గొన్నవారు ఓమ్మి. కృష్ణ, ఓమ్మి. రామరాజు ,తిరుపతి గణపతి ,గురుమూర్తి , స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసచివాలయ సిబ్బందికి వేతనాలపై పాచిపెంట శాంతకుమారి ఆందోళన



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** శనివారం అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వివిధ మీడియా మిత్రులకు నమస్కారములతో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచి పెంట శాంత కుమారిలి మాట్లాడుతూ పాడేరు ట్రెజరీ మరియు చింతపల్లి ట్రెజరీ పరిధిలో గల గ్రామ సచివాలయా ఉద్యోగస్తులకు జీతభత్యాలు అందింది కానీ అరకు వేలి ట్రెజరీ ఉప ఖజానా కార్యాలయం అధికారులు లోపం వలన ప్రతి నెల ఒకటో తేదీ అందవలసిన జీతభత్యాలు అనంతగిరి. అరకు వేలి, డుంబ్రిగూడ మూడు మండలాల పరిధిలో గల గ్రామ సచివలయా సుమారు 600 మంది. పంచాయతీ కార్యదర్శిలు. పంచాయతీ పోలీస్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్. ఇంజనీరింగ్ విభాగం. వెటర్నరీ సిబ్బందికి. వివిధ విభాగం ఉద్యోగస్తులకు నేటికీ జీతభత్యాలు అందగా కుటుంబాలు నానా అవస్థలు. పడుతున్నారు తక్షణమే గ్రామ సచివాలయ సిబ్బంది ఉద్యోగస్తులకు ట్రెజరీ అధికారులు స్పందించి జీతభత్యాలు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏపీ. సి. సి డెలిగేట్ మెంబర్ పి.చిన్న స్వామి అరకు వేలి మండల ప్రధాన కార్యదర్శి శెట్టి.భగత్ రాం. డుంబ్రిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. తడబారికి భీమారావు పాల్గొన్నారు.

## కోడి కత్తి నాటకం ఎన్నికల పన్నాగమే




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోడి కత్తి కేసులో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పటివరకు చేసిన ప్రచారాలన్నీ అసత్యాలేనని తేలిపోయిందని ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి జగన్నాటకమని ఎన్నికలలో లబ్ధి పొందడానికి వేసిన పన్నాగమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు శనివారం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్ రెడ్డిని దుర్నీతిని దుయ్యబెట్టారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కోడి కత్తి కేసులు తీవ్రంగా ఎండగట్టిందని ఈ ఘటనలో ఎటువంటి నేరపూరిత ఘటన లేదని, తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని నాగ జగదీష్ తెలిపారు. నిందితుడైన శ్రీనివాసరావు టిడిపి సానుభూతిపరుడు కాడని ఆయన మినహా ఇతర పార్టీలు రాజకీయ ప్రమేయం లేదని ఈ దాడిలో లేదని దర్యాప్తు సంస్థ ప్రకటించడంతో జగన్ రెడ్డి నిజస్వరూపం బయటపడిందని నాగ జగదీష్ అన్నారు. అప్పట్లో శ్రీనివాసరావుపనిచేసిన విమానాశ్రయంలో ఫ్యూజన్ ఫుడ్స్ రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ ప్రసాద్ తనను చంపేందుకు పన్నిన కుట్రలో జగన్ చేసిన అభియోగం అవాస్తవని తేల్చిందని గాడిలో అతని పాత్ర ప్రమేయం లేదని నిర్ధారించిందని నాగ జగదీశ్ వ్యాఖ్యానించారు. విశాఖ విమానాశ్రయంలో సీసీ కెమెరాలు పనిచేయలేదంటూ జగన్ చేసిన మరో అభియోగంలో ఎంత మాత్రం నిజం లేదని ఆనాడు అన్ని సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని వెల్లడించిన విషయం ద్వారా జగన్ రెడ్డి కపట నాటకం బయట పడిందని నాగ జగదీష్ అన్నారు. కోడి కత్తి దాడి పై జగన్ జగన్ ఆడిన డ్రామాలు నాటకాలు చేసిన ఆరోపణలన్నీ దర్యాప్తు సంస్థ అఫిడవిట్ చెంప పెట్టని ఘటన జరిగినప్పుడు చంద్రబాబు చేయించారనిజగన్ రెడ్డి ఆనాడు అన్నారు.తద్వారా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు హోటల్లో పని చేస్తున్నారని చెప్పు నిర్వాహకుడు పేరు కూడా మార్చేశారు ఎన్ఐఏ విచారణతో కోడి కత్తి ఘటనలో తెలుగుదేశం పార్టీకి గాని రెండో వ్యక్తికి గాని ఎటువంటి సంబంధం లేదని తేలిపోవడం వల్ల జగన్ రెడ్డి ఆడిన నాటకం అబద్ధమని తేలింది కాబట్టి జగన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. కోడి కత్తి సంఘటన జరిగిన విచారణ చేసిన విషయాలనే ఈనాడు ఎన్ఐఏ దర్యాప్తు సంస్థ కూడా విచారణలో అదే విషయాన్ని చెప్పారని, ఇక వివేకానంద హత్య కేసు విషయంలో కూడా జగన్ రెడ్డి ప్రచారాలు అబద్ధాలేనని సిబిఐ కూడా సిబిఐ కోర్టులో ఆపిడివిట్ లో హత్య కేసులో దోషులు విషయాలను తేటతెల్లం చేస్తున్నట్లుగా ఉందని నాగ జగదీష్ అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ఇటువంటి దుర్మార్గమైన కుట్రలకు అవకాశం ఉంటుంది కాబట్టి ఇప్పటి నుండే తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేసే ప్రతి విషయాలని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని పార్టీ శ్రేణులకు నాగ జగదీష్ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పట్టణ శాఖ అధ్యక్షుడు డాక్టర్ కే నారాయణరావు, పార్టీ నాయకులు కోట్ని రామకృష్ణ ,కుప్పిలి జగన్ ,సాలపు నాయుడు బాగున్నారు.

### శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవ గోడ పత్రికా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** వి.మాడుగుల మండలం ఎమ్.కోటపాడు, ఎమ్.కె.వల్లపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవ వేడుకలు ఈ నెల 18న వైభవంగా అలయ కమిటీ వారు నిర్వహించనున్నారు. ఈ తీర్థ మహోత్సవ పోస్టర్ తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, మాజీ సర్పంచ్ శ్రీరామ్మూర్తి, సర్పంచ్ కోటా శ్రీమతి కరణం రాము తదితరులు పాల్గొన్నారు.

### అవసరానికి మించి ఎరువులు వాడొద్దు

భూసార పరీక్షలపై రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి రైతు భరోసా కేంద్రం నందు మండలంలోని గ్రామ వ్యవసాయ రైతులు, ఎంపీఈఓ లకు మండల వ్యవసాయ శాఖ అధికారి కన్నబాబు ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త జోగారావు భూసార పరీక్ష పై శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలలో రైతుల నుంచి మట్టి నమూనాలను సేకరించి పరీక్షకు పంపిస్తామని, తద్వారా పరీక్షల అనంతరం రిపోర్టులు ఆధారంగా సిఫారసు మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని పోషక లోపాలు గుర్తించి అవసరమైన పోషకాలు అందించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. అధికంగా అవసరానికి మించి ఎరువుల వాడకం వల్ల భూమి సారం దెబ్బతింటుందన్నారు. అనంతరం మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

### మన బ్రతుకులు మారాలంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మన బ్రతుకులు మారాలంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కిటుముల సర్పంచ్ జీ రమణమ్మ అన్నారు. మండలం కిటుముల పంచాయతీ లో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి వనుము పద్మ, ఉప సర్పంచ్ సుర్ల అప్పారావు, వైసీపీ నాయకులు పోతురాజు సన్యాసిరావు, వార్డు సభ్యులు, గృహసారథులు కలిసి ప్రతి కుటుంబంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులందరినీ మీకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే మన రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారు ఆలోచన చేయాలని కోరారు.

విశాఖ సమాచారమ్
ఆదివారం 16-04-2023

## ప్రముఖుల పేర్లు

వీళ్ళ పూర్తి పేర్లు మీకు తెలుసా? ఎన్టీఆర్ అనగానే నందమూరి తారక రామారావు అని టక్కున చెప్పేస్తాం. ఎఎన్ఆర్ అంటే అక్కినేని నాగేశ్వరరావు అని చెప్పేయచ్చు. కానీ, ఇలా కొందరు ప్రముఖుల పేర్లు పూర్తిగా తెలియనివాళ్ళు చాలామంది ఉన్నారు. అందులో కొందరు నిక్ నేమ్ ఫ్యామస్ అయిపోయి, అసలు పేరు తెలియని పరిస్థితి. బాపు బొమ్మ అందరికీ తెలుసు. కానీ బాపూ అసలు పేరు ఎందరికి తెలుసు? ఇక్కడ ఓ 56మంది తెలుగు ప్రముఖుల అసలు పేర్లు తెలుసుకుందాము.

1. బాపు: సత్తిరాజు లక్ష్మీనారాయణ
2. ఆచార్య ఆత్రేయ: కిళాంబి వేంకట నరసింహాచార్యులు
3. ఆరుద్ర: భాగవతుల సదాశివశంకరశాస్త్రి
4. శ్రీశ్రీ: శ్రీరంగం శ్రీనివాసరావు
5. జాలాది: జాలాది రాజారావు
6. సాహితి: చెరుకుపల్లి శ్రీరామచంద్రమూర్తి
7. వనమాలి: మణిగోపాల్
8. వెన్నెలకంటి: వెన్నెలకంటి రాజేశ్వరవరప్రసాద్
9. పినిసెట్టి: పినిసెట్టి శ్రీరామమూర్తి
10. సిరివెన్నెల: చేంబోలు సీతారామ శాస్త్రి
11. జొన్నవిత్తుల: జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు
12. దాశరథి: దాశరథి కృష్ణమాచార్యులు
13. అంజలి: అంజమ్మ
14. రేలంగి: రేలంగి వేంకటరామయ్య
15. ఘంటసాల: ఘంటసాల వేంకటేశ్వరరావు
16. రాజనాల: రాజనాల కాళేశ్వరరావు నాయుడు
17. కె.ఆర్.విజయ: దైవనాయకి
18. దేవిక: ప్రమీల
19. భానుప్రియ: మంగభాను
20. జయప్రద: లలితారాణి
21. రాజబాబు: పుణ్యమూర్తుల అప్పలరాజు
22. జంధ్యాల: జంధ్యాల వీరవేంకటశివసుబ్రహ్మణ్య శాస్త్రి
23. ఏ.వి.ఎస్:ఆమంచి వేంకట సుబ్రహ్మణ్యం
24. పెండ్యాల: పెండ్యాల నాగేశ్వరరావు
25. ముక్కామల: ముక్కామల కృష్ణమూర్తి
26. చిరంజీవి: కొణిదెల శివశంకర వరప్రసాద్
27. కృష్ణభగవాన్: పాపారావుచౌదరి
28. చక్రవర్తి(సంగీత దర్శకుడు): కొమ్మినేని అప్పారావు
29. రామదాసు: కంచర్ల గోపన్న
30. బీనాదేవి: బి.నాగేశ్వరీదేవి
31. మో: వేగుంట మోహనప్రసాద్
32. చే.రా: చేకూరి రామారావు
33. శారద: తాటిపర్తి సరస్వతి
34. బుచ్చిబాబు: శివరాజు వేంకటసుబ్బారావు
35. ఎన్.ఆర్.నంది: నంది నూకరాజు
36. సినారె: సింగిరెడ్డి నారాయణరెడ్డి
37. నగ్నముని: హృషీకేశవరావు
38. తిరుపతి వేంకటకవులు: దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి
39. కొవ్వలి: కొవ్వలి లక్ష్మీ నరసింహారావు
40. కా.రా: కాళీపట్నం రామారావు
41. వోల్గా: పోపూరి లలితాకుమారి
42. ఉషశ్రీ: పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
43. కరుణశ్రీ: జంధ్యాల పాపయ్య శాస్త్రి
44. గద్దర్: గుమ్మడి విఠల్ రావు
45. గోరా: గోపరాజు రామచంద్రరావు
46. చా.సో: చాగంటి సోమయాజులు
47. జరుక్ శాస్త్రి: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి
48. విద్వాన్ విశ్వం: మీసరగండ్ల విశ్వరూపశాస్త్రి
49. రావిశాస్త్రి: రాచకొండ విశ్వనాథ శాస్త్రి
50. మిక్కిలినేని: మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
51: అనిసెట్టి: అనిసెట్టి సుబ్బారావు
52. శోభన్ బాబు: ఉప్పు శోభానా చలపతి రావు
53. జయసుధ: సుజాత
54: వాణిశ్రీ: రత్నకుమారి
55: జిక్కి : పి.జి.కృష్ణవేణి
56: ఏ.యం.రాజా: అయిమల మన్మథరాజు రాజా
57. చక్రపాణి ( విజయా ప్రొడక్షన్స్ ): ఆలూరి వెంకట సుబ్బారావు
58. జ్వాలాముఖి : వీరవల్లి రాఘవాచార్యులు

## నెహ్రూ నగర్ కాలనీలో కిక్ బాక్సింగ్ పోటీలు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** స్థానిక 28 వ వార్డు రాంనగర్ ఏరియా నెహ్రూ నగర్ కాలనీ పార్క్ నందు ఏప్రిల్ 29,30 తారేఖులలో ఓపెన్ జిల్లా కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించడానికి 15 వ తారేఖున సాయంత్రం 5గంటలకు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చేతులు మీదుగా ట్రోపీ ఆవిష్కరణ జరిగింది.ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల అనంతరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు ఎవ్వరు నిర్వహించినా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమం నిర్వాహకుడు రాంబో కనకరాజు ను అభినందించారు. జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు రాంబో కిక్ బాక్సింగ్ అసోసియేషన్,విశాఖ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కాళ్ళ అప్పారావు,విశాఖ జిల్లా కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలాపు శ్రీనివాసరావు, విశాఖ ఉపాధ్యక్షుడు రాంబో కనకరాజు, సెక్రెటరీ నరేష్, రాజేష్, నూకరాజు, శ్యామ్, విశాఖ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు నర్సింగ్ , టెక్నికల్ డైరెక్టర్ విమల్ రాజు, అసోసియేషన్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇండియన్ మేరీటైం యూనివర్సిటీ ఆచార్యులు జోగారావు నేతృత్వంలో విద్యార్థులకు మనోవికాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆచార్య జోగారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్య అంటే చదువు మాత్రమే కాదని, అనేక రంగాలలో నైపుణ్యం కలిగిన విద్య అందుబాటులో ఉందని, నేటి ఆధునిక ప్రపంచంలో యువత ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉన్నత స్థాయిలలో ఉండాలి అంటే నైపుణ్యంతో కూడిన విద్య ప్రమాణాలు అలవర్చుకోవాలని, సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని తద్వారా తాము ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోగలుగుతారని చెప్పారు. అలాగే 10వ తరగతి తర్వాత విద్యార్థులకు పాలిటెక్నిక్, వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి నైపుణ్య విద్య అందుబాటులో ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అచ్చుతాపురంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలలో "మేక ఎలక్ట్రానిక్ కోర్స్" అందుబాటులో ఉందని, ఈ కోర్సులో విద్యాభ్యసించిన యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్ట్స్, కామర్స్ రంగాల్లో కూడా విద్యా, ఉపాధి అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు సద్వినిగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "విద్యార్థులు తామేంచుకున్న రంగంలో ఉన్నతమైన ప్రమాణములతో జీవిస్తే, సంఘంలో పేరు ప్రఖ్యాతలు పొందుతారని అన్నారు". తల్లిదండ్రు కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్ మాట్లాడుతూ "విద్యార్థులకు మనోవికాసగం నేర్పించడానికి గురుకులానికి వచ్చిన ఆచార్య జాగా రావు గారికి విద్యార్థుల తరఫున గురుకులం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారికి జ్ఞాపకను అందజేసాము విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకుడు మహేంద్ర నాథ్ పట్నాయక్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపీలో ఆదివారం ఈ ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు



ఏపీలో వేసవి తాపంతో పాటు వడగాల్పుల ప్రభావం కూడా అంతకంతకూ ఎక్కువవుతోంది. ఐఎండి అంచనాల ప్రకారం ఆదివారం 6 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 174 మండలాల్లో వడగాల్పులు, సోమవారం 31 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎండ నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది.

ఆదివారం వడగాల్పులు, తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలను ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. దీని ప్రకారం రేపు తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు 06 ఉన్నాయి. వీటిలో అల్లూరి జిల్లా- కూనవరం,అనకాపల్లి జిల్లా- నాతవరం, కాకినాడ జిల్లా- కోటనందూరు, మన్యం జిల్లా- జీయమ్మవలస, కొమరాడ, పార్వతీపురంఉన్నాయి. అలాగే రేపు వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు 174గా పేర్కొంది. వీటి వివరాలు ఇలా ఉన్నాయి.

అల్లూరి జిల్లా 10, అనకాపల్లి 17, తూర్పుగోదావరి 17, ఏలూరు17, గుంటూరు12, కాకినాడ 13, కోనసీమ 4, కృష్ణా 9, నంద్యాల 8, ఎన్టీఆర్ 16, పల్నాడు 7, పార్వతీపురంమన్యం 9, శ్రీకాకుళం 8, విశాఖపట్నం 3, విజయనగరం 22, పశ్చిమ గోదావరి 1,వైఎస్ఆర్ 1 మండలంలో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. శనివారం అనకాపల్లి 10, కాకినాడ 2, విజయనగరం 1 మండలంలో తీవ్రవడగాల్పులు, 55 మండలాల్లో వడగాల్పులు నమోదయ్యాయి.

## నేడు జివిఎంసి సౌకర్య కేంద్రాలు తెరవబడును

### జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేడు జివిఎంసి సౌకర్య కేంద్రాలు తెరవబడునని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ జివిఎంసి కి చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల పై 5 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. నేడు ఆదివారం సెలవు దినం అయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం జివిఎంసిలోని అన్ని జోనల్ కార్యాలయాలలోని సౌకర్య కేంద్రాలతో పాటు, ప్రధాన కార్యాలయంలోని సౌకర్య కేంద్రం కూడా పనిచేస్తుందని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

పన్ను చెల్లింపుదారులు gvmc.gov.in లేదా cdma.ap.gov.in ఆన్లైన్ ద్వారా గాని, paytm ద్వారా గాని లేదా అన్ని జోనల్ కార్యాలయాలలో, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సౌకర్యం కేంద్రాల నందు... నగదు / డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు అని అన్నారు. కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని నగరాభివృద్ధికి సహకరించవలెనని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## 13 వ వార్డు లో గడపగడపకు మన ప్రభుత్వం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు సచివాలయం 9 పరిధి శివాజీ నగర్-2 కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ప్రతిగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్క పేదవాడి కళల్లో చిరునవ్వు చూడ్డానికి ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అమ్మ ఒడి విద్యా దీవెన, వసతి దీవెన, లాంటి ఎన్నో పథకాల ద్వారా చదువు కున్న పిల్లలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రజలందరూ జగనన్న పరిపాలనలో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణ స్వామి కి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణం లో శనివారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణ స్వామి కి పంచామృత అభిషేకాలు గావించారు .ఈరోజు ఉదయం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య శ్రీహర్ష ఆధ్వర్యంలో వైకుంఠ నారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు . ఈ ఉత్సవంలో ఎన్విఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ,నీరజవల్లి దంపతులు ,శ్రీనివాసరాజు ,ఎం.వి.రమణ,భక్తులు పాల్గొన్నారు

# కేంద్రం మరో కీలక నిర్ణయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటికే ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా కూడా చర్చనీయాంశమైన నేపథ్యంలో- కేంద్రం మరో అడుగు ముందుకు వేసింది. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ బిడ్స్‌ను దాఖలు చేయడానికి విధించిన గడువును పొడిగించింది.



ఆశించిన స్థాయిలో బిడ్స్ దాఖలు కాకపోవడం వల్ల కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను దాఖలు చేయడానికి ఈ నెల 20వ తేదీ వరకు గడువు పొడిగించింది. ఇంకా ఎక్కువ మంది బిడ్డర్లు పాల్గొనేలా చేయడానికే ఈ నిర్ణయం తీసుకుంది ఆర్ఐఎన్ఎల్.

విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం యూటర్న్ తీసుకున్న విషయం తెలిసిందే. దీన్ని ప్రైవేటుపరం చేయట్లేదంటూ స్వయంగా కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రకటించిన వెంటనే ఆ మంత్రిత్వ శాఖ సమగ్రమైన వివరణ ఇచ్చింది. ఆయన చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్లు వెల్లడించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను కొనసాగిస్తోన్నామని తెలిపింది.

ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చాయని, వాటికి వివరణ ఇస్తోన్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కొద్దిసేపటి కిందటే ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ స్టీల్ ఫ్యాక్టరీని తమ తరఫు నుంచి మరింత బలోపేతం చేసే ప్రయత్నాలు కొనసాగుతాయని తేల్చి చెప్పింది. ఇప్పుడు తాజాగా- ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌లో మరింత మంది బిడ్డర్లు పాల్గొనేలా వెసలుబాటును కల్పించింది. ఇవ్వాళ ముగియాల్సి ఉన్న గడువును మరో అయిదురోజుల పాటు అంటే ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించింది. ఇదే సమాచారాన్ని అటు తెలంగాణలోని సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కూడా తెలియజేసింది. గడువు పొడిగించినట్లు వివరించింది.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఈఓఐలో తెలంగాణ ప్రభుత్వం తరఫున సింగరేణి క్యాలరీస్ పాల్గొనాలని నిర్ణయించింది. ఈఓఐ బిడ్స్‌ను దాఖలు చేయడానికి ఇవ్వాళ మధ్యాహ్నం 3 గంటలకు గడువు ముగియాల్సి ఉండగా.. సాయంత్రం 5:30 వరకు సమయం కావాలని సింగరేణి క్యాలరీస్ అధికారులు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

దీనికి ఆర్ఐఎన్ఎల్ సానుకూలంగా స్పందించింది. గడువును ఏకంగా అయిదు రోజుల పాటు పొడిగించింది. ఈ ఈఓఐలో మొత్తం ఆరు అంతర్జాతీయ ఉక్కు ఎగుమతిదారులు, స్టీల్ తయారీ కంపెనీల యాజమానులు బిడ్స్‌ను దాఖలు చేశారు. ఉక్రెయిన్‌కు చెందిన ఓ స్టీల్ తయారీ కంపెనీ కూడా బిడ్స్ దాఖలు చేసినట్లు సమాచారం.

# విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..సంఘం నాయకులు సినీ డైరెక్టర్ యాద కుమార్, అధ్యక్షులు క్యాలు జనార్ధన్ తదితరుల ఆధ్వర్యంలో శ్రీను బాబు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అక్కయ్య పాలెం సింధూర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత జనార్ధన్ ఇతర సంఘం పెద్దలు మాట్లాడుతూ శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు, అనేక సాంస్కృతిక సంఘాలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న శ్రీను బాబును సుమారు రెండు వేలకు పైగా కళాకారులున్న విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘానికి గౌరవ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు . శ్రీను బాబు సేవలను తాము ఉపయోగించు కుంటామన్నారు..అదేవిధంగా సంఘం నిర్వాహక కార్యదర్శిగా పక్కి అరుణ సాయి కుమార్ (శాస్త్రీయ నృత్య విభాగం) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బాలు ,విజయ, ఉపాధ్యక్షులుగా తాళ్లపాక సందీప్ లను నూతనంగా నియమించి నట్లు తెలియజేశారు. ఈ సందర్భముగా శ్రీను బాబు మాట్లడుతూ తనకు సాయం చేయడం మాత్రమే తెలుసు నన్నారు..కళాకారులు సంక్షేమము కోసం తన పరిధి మేరకు సేవలు అందించే విధముగా ముందుకు సాగుతానన్నారు... అందరినీ సమన్వయం చేసే ప్రయత్నం చేస్తా అన్నారు. తన పై నమ్మకం ఉంచి ఎన్నుకున్న వారికి శ్రీను బాబు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో కొరియోగ్రాఫర్ గా పేరు పొందిన సీనియర్ జర్నలిస్ట్ ఆర్ .నాగరాజు పట్నాయక్ ,ఈటీవీ ఫేమ్ సంగీత కళాకారులు ధనంజయ్ ,కీరవాణి ప్రసాద్ నంది అవార్డు గ్రహీతలు శివ జ్యోతి, కన్నం వెంకటరమణారావు, డేవిడ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో ఫ్యామిలీ డాక్టరు వివరాలు ఉండాలి



**పార్వతీపురం/తూడి, (విశాఖ సమాచారమ్):** గ్రామ సచివాలయాల్లో ఫ్యామిలీ డాక్టరు వివరాలు ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు ఆదేశించారు. వీరఘట్టం మండలం తూడి గ్రామంలో శని వారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టరు వైద్య సేవలను డి.ఎం.హెచ్.ఓ తనిఖీ చేశారు. ఫ్యామిలీ డాక్టరు సేవలు అందిస్తున్న వైద్యుల వివరాలు ఆయా పరిధిలోగల ప్రజలు అందరికీ ఫోన్ నంబరుతో సహా తెలియాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టరు విధానంలో అందిస్తున్న 14 రకాల పరీక్షలు - హెమోగ్లోబిన్, గర్భనిర్ధారణకు యూరిన్ పరీక్షలు, మల్టీ పారా స్ట్రిప్, గ్లూకో మీటర్ , మలేరియా, హెచ్.ఐ.వి, డెంగ్యూ, అసిటిక్ ఏసిడ్, టెస్ట్ ఫర్ అయోడిన్ ఇన్ సాల్ట్, క్లోరినేశన్, హెపటైటిస్ బి, ఫైలేరియా, సిఫిలిస్, కఫ పరీక్షల వివరాల బోర్డు, ఫ్యామిలీ డాక్టరు బోర్డు విధిగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. 67 మందులు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టరు సేవలకు వస్తున్న కేసుల వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వచ్చిన కేసులలో గర్భిణీలు, బాలింతలు, రక్త హీనత తదితర కేసుల వివరాలు అడిగారు. కదలలేని స్థితిలో ఉన్న బాధితులకు ఇంటి వద్దకే వెళ్లి పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత కేసులపై దృష్టి సారించాలని, హిమోగ్లోబిన్ పరీక్షలు ఎక్కువగా చేయాలని ఆయన సూచించారు.

**వడ దెబ్బ అప్రమత్తం:**

ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా ఉపాధి హామీ వేతనదారులపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.

**14న ఆరోగ్య మేళా:**

ప్రతి నెల 14వ తేదీన ఆరోగ్య మేళా నిర్వహించాలని ఆయన అన్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అంటు వ్యాధులు, అంటు వ్యాధులుకాని వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా 104 వాహనాన్ని పరిశీలించి, అందులో లభ్యంగా ఉన్న పరికరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టరు మానస, మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి) రెడ్డి భార్గవి, లాబ్ టెక్నీషియన్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి విస్తృత పర్యటన



**విజయనగరం:** జిల్లాలోని పలు మండలాల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ శనివారం విస్తృతంగా పర్యటించారు. చీపురుపల్లి, గరివిడి, దత్తిరాజేరు తదితర మండలాల్లో పర్యటించి, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించారు. ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.

గరివిడి మండలం కొండలక్ష్మి పురం, బాగువలస గ్రామల్లో జరుగుతున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అక్కడ ఉపాధి హామీ మస్తర్లను తనిఖీ చేసారు. ఉపాధి హామీ వేతన దారులతో మాట్లాడారు. వారి సమస్యలను, సగటు వేతనాన్ని తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలు నుంచి 11 గంటలు వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 గంటలు వరకు రెండుపూటలా పనిచేయాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీఒక్కరూ తమతోపాటుగా నీళ్ల సీసాను తెచ్చుకోవాలని అన్నారు. అలాగే పనిచేసే చోట మెడికల్ కిట్‌ను తప్పనిసరిగా ఉంచాలని, టెంట్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, డిఎల్‌డిఓ లక్ష్మణ్, మండల తాశిల్దార్ టి. గోవింద, ఏ పీ ఓ రత్నమాల, సిబ్బంది పాల్గొన్నారు.

దత్తిరాజేరు మండలంలో కలెక్టర్ పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాడేంద్రవలసలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. ఇంతవరకు జరిగిన పనిని తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మరడాం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

దివ్యాంగులకోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. గరివిడి మండల కేంద్రంలోని శ్రీరామ్ జూనియర్ కాలేజీ అవరణలో, జిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, ఆలిమ్ కో సంస్థవారి సహకారంతో సహాయ ఉపకరణముల పంపిణీ కొరకు శనివారం గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ శిబిరానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ఇదో అరుదైన అవకాశమని, దివ్యాంగులంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాల ద్వారా వికలాంగులకు మూడు చక్రాల బళ్లు, కృత్రిమ అవయవములు, కాలిపర్లు, వినికిడి యంత్రాలు, అంధులకు చేతికర్రలు, విద్యను అభ్యసించేందుకు అవసరమైన ఇతర అన్ని రకాల పరికరాలను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వం వికలాంగుల పునరావాసం, సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో, ముఖ్యమంత్రి సహకారంతో ఈ శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలో ఇటువంటి గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసి, వికలాంగుల అవసరాలను గుర్తించి, అవసరమైన వాటిని పంపిణీ చేయు విధానం మొదటిగా మన విజయనగరం జిల్లాలోనే ప్రారంభించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం విజయనగరం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాలలో మాత్రమే వీటిని నిర్వహిస్తున్నారని తెలిపారు. అర్హులంతా సంబంధిత ధృవ పత్రాలతో వచ్చి, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా అయన కోరారు.


ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ డాక్టర్ ఎం అశోక్ కుమార్, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జగదీష్, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులు విభాగ అధ్యక్షులు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీలకు రక్షణ లేకుండా పోతుంది.



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉపాధి హామీ పనుల్లో కూలీలకు రక్షణ లేకుండా పోతుందని అఖిల భారత గ్రామీణ, వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంఘం ఆరోపించారు. ఈ మేరకు శనివారం పార్వతీపురం మండలం, పెదబొండపల్లి పంచాయతి కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలతో నిరసన కార్యక్రమం నిర్వహించి సచివాలయ సెక్రటరి లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇటీవల గరుగుబిల్లి మండలానికి చెందిన ఎచ్చెర్ల. పార్వతి ఉపాధి హామీ పనులకు వెళ్లి మృతి చెందిందని తెలిపారు. కావున ఉపాధి కూలీలకు ప్రభుత్వాలు పని గంటలు కుదించి పాత విధానాన్నే అమలు చేయాలని , మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటిని మజ్జిగను అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే మృతి చెందిన ఉపాధి కూలి పార్వతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెడబొండపల్లి పంచాయతి మాజి ఎంపీటీసీ యాంద్రాపు చినరామినాయుడు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# తెలుగు నాటకరంగ దినోత్సవం (ఏప్రిల్ 16)




తెలుగు నాటకరంగ దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న నిర్వహించబడుతుంది. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది.


నాటక ప్రదర్శనతోపాటు నాటకానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు జరగాలని, నాటక కళాకారుల జయంతులను వర్ధంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో నాటక కళ పట్ల ఉత్సాహం, విలువలు పెరుగుతాయని, వీటన్నింటిని సమతుల్యం చేసేలా ఉండేందుకు నాటకరంగ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలుగు నాటక కళాకారులు భావించారు. అయితే, ఏ రోజును నాటకరంగం దినోత్సవంగా చేయాలన్న అంశంపై అనేక చర్చలు జరిగాయి. అనేకమంది అనేక పేర్లూ, తేదీలు సూచించారు. దీనికి 2000వ సంవత్సరంలో బీజం పడింది. 2000వ సంవత్సరంలో కొంతమంది యువ నాటక కళకారులతో కలిసి డా. పెద్ది రామారావు ఆధ్వర్యంలో యవనిక త్రైమాసిక నాటకరంగ పత్రిక ప్రారంభమయింది. నాలుగేళ్ళపాటు నడిచిన ఈ పత్రికలో ప్రపంచ, భారతీయ, తెలుగు నాటకరంగాలకు సంబంధించి నాటక ముఖ్యులు, ఔత్సాహికులు రాసిన అనేక వ్యాసాలను యవనిక ప్రచురించడంతోపాటు నాటకరంగ కార్యక్రమాలు, నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. నాటకరంగాన్ని మరింత పటిష్ఠపరచడంకోసం ఇతర దేశాల, రాష్ట్రాల నాటకరంగానికి ఉన్నట్లుగా తెలుగు నాటకరంగానికి కూడా ఒక దినోత్సవం ఉంటే బాగుంటుందని భావించి, "ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవం" శీర్షికతో 2000 ఏప్రిల్-జూన్ ప్రత్యేక యవనిక సంచికను ప్రచురించింది. యవనిక ఆలోచనకు "ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల ఐక్య వేదిక" సహకారం తోడైంది. తెలుగు నాటక కళాకారులంతా నాటకరంగ దినోత్సవ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చారు.

19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టితో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శింపచేశాడు. అంతేకాకుండా తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించాడు. ఆధునిక తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలను అందించిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని నాటక సంస్థలు 2001 నుండి తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుతున్నారు.

ఈ క్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా, కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ 2007 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. విడుదలచేసింది. 2007, ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటకరంగ దినోత్సవం జరుపబడింది. వివిధ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారు. తెలుగు నాటకరంగంలో విశేష కృషి చేసిన నాటక కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు, బిరుదులు అందజేస్తారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## Flu Alert H3N2 ఇన్‌ఫ్లూయెంజా



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది. ఇన్‌ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

**లక్షణాలు**

- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :**

- హ్యాండ్‌వాష్
- ఫేస్‌మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెట్‌మాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.










**చేయకూడనివి**

- షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్ డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

**జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు**
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

## ఘనంగా గా శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వెంచేసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలు ఘనంగా ఆలయ అర్చకులు వేపా ప్రసాద్ నిర్వహించడం జరిగింది. వేకువ జాము నుండి కూడా స్వామి వారి సన్నిధి లో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు ప్రజలు చేత స్వయంగా జరిపించారు. స్వామి వారికీ విశేష పూజలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 12గంటల నుండి కూడా ఆలయ ప్రాంగణం లో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కీ గెడ్డం సూరిబాబు ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామ నాయకులు డిసి ఎం ఎస్ గుమ్ముడు సత్యదేవ్,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి అధిమూర్తి,శీలం శంకరావు,గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ,మాజీ ఎంపీపీ దంగేటి రామ కృష్ణ, కోటా సత్యనారాయణ, తదితరులు స్వామి వారి దర్శనం చేసుకొన్నారు.

## వామ పక్షాలకు వై సి పి ప్రభుత్వాన్ని విమర్శించే దమ్ముందా....!



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వామపక్షలకు వై సి పి ప్రభుత్వం పై, సమస్యలు పై విమర్శలు చేసే దమ్ముందా అని పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు విమర్శించారు. పార్వతీపురం మన్యం జిల్లా బి జె పి పార్టీ కార్యాలయం లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశానికే తలమణికం దేశాన్ని అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నరన్నారు. గత 57 సంవత్సరాలనుండి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించిన విషయం అందరికి తెలిసిన విషయమే అప్పుడు ఎం అభివృద్ధి జరిగింది. ప్రస్తుతం నరేంద్రమోడీ ఎంత అభివృద్ధి చేసారో బేరేజి వేసుకోవాలి అన్నారు. కమ్యూనిస్ట్ వామపక్షలకు దమ్ముంటే నియోజకవర్గం లో అవినీతి పాలన పై నీలాదీయాలన్నారు. స్థానిక వామపక్షాల నేతలు ప్రధాని మొడి పై విమర్శలు చేసిన స్థాయి తమకు ఉందా లేదా అని ఆలోచిస్తే బావుటుందని ఆయన అన్నారు. వాస్తవాలను పరిశీలించి మాట్లాడటం మంచిదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దమ్ముంటే స్థానిక వైసిపి నేతలపై కానీ ప్రభుత్వం పై కానీ కన్పిస్తున్న సమస్యల పై స్పందిస్తే బావుటుందని ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉప్మా క గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు గొల్ల బాబురావు , అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ శనివారం ఉప్మా కలలో జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపి , గ్రామంలో పర్యటించి ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్లకు ప్రభుత్వం తరపునుంచి అందవలసిన పథకాలు అన్ని అందుతున్నాయో లేదో అడిగి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల సంతృప్తి చెందుతున్నారా అని అడిగారు. పేదల పెన్నిధి అయిన ముఖ్యమంత్రి జగన్ కూతమ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్నాటి పార్వతీ బుజ్జి , మాజీ సర్పంచ్ మన బాల తాతారావు , కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ కుప్పిశెట్టి హరిబాబు ఎంపీపీ రత్నం జడ్పీటిసి గోసాల కాసులమ్మ ,మండల పార్టీ అధ్యక్షులు కొడగట్ల పాపారావు గారు, మణి రాజుగారు,వెలగా ఈశ్వరరావు వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుకే కట్టుబడి ఉన్నాం: ధర్మాన కృష్ణ దాస్



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో మా పార్టీ, ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని ఆనందమయి ఫంక్షన్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశానికి వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిదిరి అప్పలరాజు హాజరయ్యారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని కోరుతూ ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ పలుమార్లు కేంద్రానికి నివేదించారని అన్నారు. పక్క రాష్ట్రం వాళ్ల హడావిడి చేయగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విషయంలో వెనక్కితగ్గిందంటూ అసత్య ప్రచారాలు చేయడంలో విపక్షాలకు విజ్ఞత ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ పై గతంలో జరిగిన హత్యాయత్నం పై కోడికత్తి పేరుతో చంద్రబాబునాయుడు, ఎల్లో మీడియా మళ్లీ కదలు అల్లి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గతంలో చంద్రబాబుపై అలిపిరిలో మావోయిస్టులు దాడిచేశారని చెబితే మేము ఏమైనా కాదన్నామా? మీకు మీరుగా బాంబులు వేయించుకున్నారన్నామా? పదవులకోసం, అధికారం కోసం కొత్త కథలు అల్లే మీకు ఆ సానుభూతి ఏమైనా పనిచేసిందా? అని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తుంటారని ఎవరు తమకు మేలు చేస్తారో? ఎవరు కీడు చేస్తారో? వివేకంతో గ్రహించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని అందువల్లే గత ఎన్నికల్లో మీకు ఘోరపరాజయం తప్పలేదన్నారు. భావనపాడు పోర్టుని ఈ ప్రభుత్వం అదానికి అప్పగించేస్తోందని ఎల్లో మీడియాలో రాయిస్తున్న రాతలకు చంద్రబాబు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పోర్ట్ గురించి ఎందుకు బాధ్యతగా ఆలోచించలేదని అన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం ఆలస్యం అవుతుందనే రైతులు. ప్రయోజనాలకోసం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయిస్తుంటే దానిపై కూడా అవగాహన లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా కలతలతోనే అధికారాన్ని సాధించడానికి అలవాటు పడిపోయిన చంద్రబాబుకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కలవరపాటుకు గురిచేస్తున్నాయని అన్నారు.

వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం నిరుపమానమైనదని, అందువల్లే జగనన్న మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే అప్రతిహతంగా కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభమైన వారం రోజుల్లోనే విశేష ప్రజాదరణని సొంతం చేసుకుందని. అన్నారు. ఇలాంటి పీపుల్ సర్వే దేశంలోనే ఇంతవరకూ ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వం నిర్వహించలేదని అన్నారు. తమ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించే మైన కార్యక్రమం ఒక్క వైఎస్ఆర్ సీపీ మాత్రమే చేస్తోందని కృష్ణ దాస్ అన్నారు.

అంతకుముందు పార్టీ ముఖ్యులతో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈనెల 19న సీఎం వైఎస్ జగన్ ఈ జిల్లాలో రెండు బృహత్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్నారని అన్నారు. సీఎం పర్యటనని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి లేదు లేదు అని పదే పదే విపక్షాల ప్రచారం చేస్తున్నాయని,

దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. ఇవాళ మనం మాట్లాడడపోతే తప్పు చేసిన వారమవుతామని అన్నారు. ఇప్పటికి జిల్లాలో ఇచ్ఛాపురం మొదలుకుని రణ స్థలం వరకూ వివిధ రూపాల్లో అభివృద్ధి అడుగుతోందని అన్నాడు. ఇచ్ఛాపురంలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు, పలాసలో ఢిర్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు, అలానే టెక్కలిలో ఆఫ్ షోర్ నాయక్ పనులు పూర్తికి నిధుల కేటాయింపు, పాడపట్నం పరిధిలో గాల్టా బ్యారేజ్ వద్ద నియోగించుకునేలా ఎత్తి పోతల పథకానికి రూపకల్పన చేసిన వైనం. ఇవన్నీ కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. అనేవి గతంలో లేవని కానీ జగన్ అధికారంలోకి వచ్చాక నాగావళితో పాటు వంశధార నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న సదుద్దేశంలో సాగునీటి పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో సంబంధిత షెడ్యూల్ ప్రకారం వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ప్రాంతీయ అసమానతలు నివారిస్తూ ళ అభివృద్ధి పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల చిరకాల స్వప్నం భావనపాడు పోర్టు అని, దానిని నెరవేర్చడానికి వస్తున్న సీఎం వైఎస్ జగన్ కు

ఘనంగా స్వాగతం పలుకుదామని అన్నారు. గత ప్రభుత్వాలు ఈ జిల్లా ప్రజల ఓట్ల కోసం కమురుతో కాలక్షేపం చేస్తే సీఎం జగన్ మాత్రం తన ప్రణాళికలకు కార్యరూపాన్ని ఇస్తూ జిల్లాను ప్రగతిపథంలో నిల్పడానికి కృషి చేస్తున్నారని అన్నారు. భావనపాడు పోర్టు నిర్మాణంలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విష్ణల ఆరోపణలు కాని విష ప్రచారాన్ని కానీ, తిప్పి కొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. భావన పాదుతో పాటే వంశధార ఫేజ్ 2. కు అనుకుని గొట్టా బ్యారేజ్ వద్ద ఏర్పాటుచేయనున్న ఎత్తిపోతల పథకం ద్వారా ఉద్దానం వరకూ నీరు అందిస్తామని, ఉపరితల జలాలు అందించడం ద్వారా ఉద్దానం వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎంఎల్సీలు వస్తు రామారావు, దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పీరియా విజయ, పార్టీ పరిశీలకులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత విజయవంతం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంనకు నీరాజనం పలుకుతున్న కోట్లాది మంది ప్రజానీకం సీఎం వైఎస్ జగన్ పాలనపై నమ్మకం వ్యక్తం చేస్తు మా భవిష్యత్ నీవే జగన్ అంటున్న 5 కోట్ల ఆంధ్రులకు కృతజ్ఞతలు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఏప్రిల్ 7వ తారీకు నుంచి చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, మెగా పీపుల్ సర్వే కార్యక్రమం అత్యంత విజయవంతం అయి వారం రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వైకాపా పార్టీ ఆదేశాల మేరకు శనివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల వైసిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుఅధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో సంతోషం వ్యక్తం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో గత 45 నెలలుగా ప్రజారంజక పాలనను అందిస్తూ తమ పాలనపై మెగా పీపుల్ సర్వే ద్వారా కోటి 50 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి ఐదు కోట్ల మంది ప్రజల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయిస్తున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా దేశంలోనే నిలవడం జరుగుతుంది అన్నారు. ఇంతవరకు ఎప్పుడూ జరగని, భవిష్యత్లో కూడా చూడని కార్యక్రమం చేయించిన సీఎం గా వైయస్ జగన్ నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా కన్వీనర్లు, గృహసారథలు, వాలంటీర్లు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి గడప గడపకు వెళ్లి తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలుని వివరించడంతో పాటు వారి కష్టసుఖాలను అడిగి ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాన్ని సేకరించడం జరుగుతుందని, దీన్నిబట్టి ప్రభుత్వం ప్రజలకు ఎంత జవాబుదారి తనంగా ఉందన్న విషయం రాష్ట్ర ప్రజానీకం గుర్తించారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గడన ప్రజలు సీఎం జగన్ పాలనపై విశ్వాసం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా మళ్లీ ఆయన పాలనే కావాలని జగనన్నే మా భవిష్యత్తు అని నమ్మకం వ్యక్తం చేస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తామని ప్రజలు తెలియజేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు గారు మాట్లాడుతూ దేశంలోనే ఇంతవరకు ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా తనపై తాను సర్వే నిర్వహించిన దాఖలాలూ లేవని ఒక్క మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే తన పరిపాలనపై తన రాష్ట్ర ప్రజల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేసే దమ్మున్న నాయకుడిగా నిలిచారని ఈ కార్యక్రమం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో విజయవంతం అయినదని తెలిపారు. తన పాలనపై తానే సర్వే నిర్వహించి ప్రజలందరి ప్రజాభిప్రాయం సేకరణ చేయుచున్న క్రమంలో తన పార్టీ ప్రజా ప్రతినిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచ్లు, ఎంపీపీలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు, కార్యకర్తలులల, గృహసారదులు ఇలా 7లక్షల మంది తమ జగన్ గారి ప్రభుత్వంలో చేసిన మేలును చెబుతూ మండు ఎండలో సైతం కార్యక్రమం నిర్వహించి ప్రజల చల్లని దీవెనలు పొందుతున్నారు అని తెలిపారు. ఈరోజు ఏదైతే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సెల్ఫీ డ్రామాలు ఆడుతున్నాడు అని వారి హయంలో పది రూపాయలకు పని చేస్తే వంద రూపాయల ప్రచారం చేసే వారిని అదే తమ ప్రభుత్వంలో తమ జగన్మోహన్ రెడ్డి గారు పాలనపై, అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి కేంద్రీకరించి ప్రజలందరికీ మేలు చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తమ ప్రభుత్వంలో రెండు లక్షల కోట్ల పైచిలుకు నిధులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేసిన ఏకైక ప్రభుత్వం అని, అదే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో 200 క్యాంటీన్లో ద్వారా భారీ స్కాం కు పాల్పడ్డారు అని తెలిపారు.


ఇక మన పార్వతీపురం మన్యం జిల్లా గురించి చెప్పుకుంటే గతంలో ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చడమే కాకుండా 26వ జిల్లాగా మన పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు చేయడము అలానే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు పార్వతీపురం మన్యం జిల్లాగా నామకరణం సహితం చేసి ఈ ప్రాంత ప్రజలకు గొప్ప బహుమతి అందించిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నిలుస్తారు అన్నారు. ఆయన పాలనలో నేడు మన పార్వతీపురం జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ తోపాటు మెడికల్ కాలేజీ మంజూరు కావడం జరిగిందని అలానే కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల 150 కోట్లతో మంజూరు కావడమే కాకుండా నిర్మాణం పనులు చకచగా సాగుతున్నాయని ఇదే కాకుండా మన పాలకొండ నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు కావడం జరిగిందని అలానే మన సాలూరు నియోజకవర్గంలో గిరిజన యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇదే గత ప్రభుత్వంలో గిరిజన యూనివర్సిటీ మంజూరు అయితే గిరిజన ప్రాంతంలో కాకుండా అక్కడ ఎక్కడో కొత్తవలస చివరన వారి రియల్ ఎస్టేట్ పెంచుకోవడం కోసం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి గిరిజన విశ్వవిద్యాలయాన్ని సాలూరులో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇదంతా కూడా మన ప్రాంత ప్రజల అదృష్టంగా చెప్పుకోవాలని తెలిపారు.

మరోపక్క అభివృద్ధి విషయానికొస్తే రాష్ట్రంలో గత ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువస్తూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని, అలానే ప్రజారోగ్య పరిరక్షణ దృశ్య నాడు నేడు పదకం ద్వారా ఆసుపత్రులను అభివృద్ధి చేయడమే కాకుండా నేడు ప్రతి ఇంటికి డాక్టర్ను సైతం పంపించిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ గారు నిలుస్తారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు కొత్త రూపులు సంతరించు కున్నాయని ఇది కాదా అభివృద్ధి అంటే అని ఇదంతా ప్రతిపక్ష నాయకులకు కల్పించడం లేదా అని పార్టీ అధ్యక్షులు సూటిగా ప్రశ్నించారు.

ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కుతంత్రాలు చేసినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రజల హృదయాల్లో నుంచి వేరు చేయలేరని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జగన్ గారికి మళ్లీ వచ్చే 2024 ఎన్నికల్లో ప్రజల బ్రహ్మరథం పట్టనున్నారని, ఈ విషయం తెలిసే ప్రతిపక్ష నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఏదేమైనప్పటికీ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో, క్యాడర్లో నూతన ఉత్తేజం తోడవడంతోపాటు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈనెల 20వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు ఇవ్వడం జరుగుతుందని తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలను శిరసా వహించి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, నియోజకవర్గ పరిధిలో గల ఎంపీపీలు, జడ్పీటిసిలు, ఏఎంసి చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కన్వీనర్లు, జే సి ఎస్ కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలంకు చేరువలో భావనపాడు పోర్ట్ పనుల శంఖుస్థాపన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సంతబొమ్మాళి మండలం కు చేరువలో భావనపాడు పోర్ట్ పనులు శంకుస్థాపన చేయబోయే కార్యక్రమమును విజయవంతం చేసే దిశగా జరుగుతున్నటువంటి ముందస్తు కార్యాచరణలో భాగముగా ఉత్తరాంధ్ర జిల్లాల రాజకీయ పెద్దలు,సీనియర్ నాయకులుబొత్స సత్యనారయణ ధర్మాన ప్రసాదరావు స్థానిక జిల్లా,మండల నాయకులుతో కలిసి సమన్వయ సమావేశంలో పాల్గొనడం జరిగింది .ఏ.పి.టిడ్కో చైర్మన్. జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా నేడు శ్రీకాకుళంలో అతి త్వరలో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యలో పోర్టులు ఏర్పాటు అభివృద్ధియే ప్రధామవదిగా అహర్నిశలు కృషి చేయడమే గాక వారి చేతుల మీదుగా భావనపాడు పోర్ట్ పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన చేయబోయే కార్యక్రమమును విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించే కార్యక్రమములో అంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖా మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ రెవెన్యూ శాఖా మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు ఇతర జిల్లా మంత్రి వర్యులు పార్టీ పెద్దలుతో కలిసి సమావేశం నకు హజరవ్వడం జరిగింది.ఈ సమావేశములో పెద్దలు మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ధర్మాన ప్రసాదరావు ఇతర పలువురు జిల్లా పార్టీ అధ్యక్షులు,కీలక నేతలు భావనపాడు పోర్ట్ పనులు శంకుస్థాపన కార్యక్రమము వియవంతం అయ్యే దిశగా పలు



కీలక నిర్ణయాలు సూచనలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు,కార్పొరేషన్ల చైర్మన్లు మరియు ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మరమరాలు స్నాక్‌గా తీసుకుంటే హైబీపీతో పాటు.. బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది..!



మరమరాలు.. బెస్ట్ స్నాక్ ఐటమ్ . ఇవి కనిపిస్తే చాలా చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కొన్నైనా నోట్లే వేసుకోకుండా ఉండలేరు. వీటిని బొరుగులు, ముర్మర్లు, మురీలు అని వివిధ ప్రాంతాల్లో రకరకాలుగా పిలుస్తుంటారు. మరమరాలతో లడ్డూలు, భేల్ పూరి, స్వీట్స్ ఇలా ఏమి చేసినా టేస్ట్ అదిరిపోతుంది. ఇది బెస్ట్ టైమ్ పాస్ ఫుడ్ మాత్రమే కాదు.. ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరమరాలలో విటమిన్ డీ, విటమిన్ బి, క్యాల్షియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది చాలా తేలికైన ఆహారం, దీనిలో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. 100 గ్రాముల మరమరాలు తీసుకుంటే 17 గ్రాముల ఫైబర్ అందుతుంది. వీటిని రోజూ స్నాక్‌గా తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

**ఎముకలు దృఢంగా ఉంటాయి..** మరమరాలలో విటమిన్ డీ, బిలతో పాటు కాల్షియం, ఐరన్, థయామిన్, రిబోఫ్లావిన్ సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషఖాలు ఎముకలు, దంతాలను దృఢంగా మారుస్తాయి. ముఖ్యంగా ఈ పోషకాలు ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గిస్తాయి. మీ ఎముకలను బలంగా ఉంచుకోవడానికి మరమరాలు స్నాక్‌గా తీసుకోండి. ప్రమాదవశాత్తు ఎముకలు విరిగితే.. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే త్వరగా కోలుకుంటారు.

**బరువు తగ్గుతారు..** దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది, ఎక్కువ కాలం ఆకలిని నియంత్రిస్తుంది. చిరుతిళ్లు ఎక్కువగా తీసుకోకుండా.. నియంత్రిస్తుంది. బరువు తగ్గేవారికి మరమరాలు బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. మీ స్నాక్స్ టైమ్‌లో జంక్ ఫుడ్‌కు బదులుగా మరమరాలు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

**ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..** మరమరాలలో మినరల్స్, విటమిన్స్, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. కడుపు ఇన్ఫెక్షన్లు, ఫ్లూ, జలుబు, గొంతు నొప్పి, లంగ్ ఇన్ఫెక్షన్స్ నుంచి రక్షణ కల్పిస్తుంది. మరమరాలును తరచుగా స్నాక్ రూపంలో తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..** మరమరాల్లో సోడియం చాలా తక్కువగా ఉంటుంది. ఇవి బ్లడ్ ప్రెజర్‌ను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటు, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడే వాళ్లు.. మరమరాలను తీసుకుంటే మంచిది. మరమరాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** మరమరాలు చాలా తేలికైన ఆహారం. ఇవి చాలా త్వరగా జీర్ణ అవుతాయి. అలాగే, వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు, పేగులలో ఆహార కణాలను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. ఇది ప్రేగులలో జీర్ణ ఆమ్లాల స్రావాన్ని ప్రేరేపిస్తుంది, పేగుల ద్వారా అవసరమైన పోషకాలను గ్రహించడాన్ని పెంచుతుంది. మరమరాలు మన డైట్‌లో తరచుగా తీసుకుంటే.. కడుపు ఉబ్బరం, కడుపులో మంట, విరేచనాలు, అపానవాయువు, కడుపు పుండు, మలబద్ధకం వంటి జీర్ణసమస్యలు నయం అవుతాయి.

**పిల్లలకు బెస్ట్ స్నాక్..** మరమరాలు పిల్లల ఎదుగుదలకు సహాయపడతాయి. మరమరాలలోని పోషకాలు పిల్లల మెదడును యాక్టివ్ చేస్తాయి. పిల్లల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉంటుంది. దీన్ని అధిగమించడానికి వారి డైట్‌లో మరమరాలు చేర్చండి. వీటిలోని ఐరన్ కంటెంట్ రక్తాన్ని వృద్ధి చేస్తుంది. మరమరాలతో పాయసం, లడ్డూ, ఛాట్ వంటివి చేస్తే పిల్లలు ఇష్టంగా తింటారు.

# ఈ గింజలు రోజూ ఒక స్పూన్ తింటే.. పీసీఓఎస్ లక్షణాలు తగ్గుతాయ్..!



ఈ మధ్యకాలంలో మహిళల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (%ూజుూ%) సర్వసాధారణంగా మారింది. ఓ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 6-26 శాతం మహిళలు పీసీఓఎస్‌తో ఇబ్బంది పడుతున్నారు. మన దేశంలో దేశంలో ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి పీసీఓఎస్ ఉంటుందని నిపుణుల అంటున్నారు. పీసీఓఎస్ ఉన్న మహిళల్లో అసాధారణ స్థాయిలో ఆండ్రోజన్స్ ఉత్పత్తవుతుంటాయి. ఇవి అండాశయాలపై చిన్న చిన్న సిస్టుల్లాగా కనిపిస్తాయి. . పీసీఓఎస్ కారణంగా.. బరువు పెరగడం, మూడ్ స్వింగ్స్, ఒత్తిడి, ఆందోళనలు, విపరీతంగా జుట్టు రాలిపోవడం, నెలసరి క్రమం తప్పడం వంటి సమస్యలు ఎదురవుతాయి. %ూజుూ% ఉన్న వ్యక్తులు వారి డైట్‌లో గుమ్మడి గింజలు చేర్చుకుంటే.. పీసీఓఎస్ లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చని క్లినికల్ అధయ్యానాలు సూచిస్తున్నాయి.?

**ఈ పోషకాలు ఉంటాయి..** గుమ్మడి గింజల్లో ఫైబర్, విటమిన్ ఏ, బీ, సీ ఈ తో పాటు జింక్, అమైనో యాసిడ్స్ , ఐరన్, కాల్షియం, జింక్, ఫోలేట్ , ఫ్యాటీ యాసిడ్స్, ఫాస్ఫరస్, పొటాషియం, ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి.

**బరువు తగ్గుతారు..** పీసీఓఎస్ కారణంగా.. కొంతమంది మహిళలు విపరీతంగా బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి రోజుకు ఓ స్పూన్ గుమ్మడి గింజలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడి విత్తనాలను కొన్ని తీసుకున్నా.. పొట్ట నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ శక్తి అందినట్లు అనిపిస్తుంది. ఎందుకంటే వీటిలో ప్రొటీన్లు, అధిక కెలోరీలు ఉంటాయి. గుమ్మడి గింజల్లోని ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరిచి వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీంతో బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

**హెయిర్ ఫాల్ కంట్రోల్‌లో ఉంటుంది..** పీసీఓఎస్ ఉన్నవారికి ఎక్కువగా ఎదురయ్యే సమస్య హెయిర్ ఫాల్. గుమ్మడి విత్తనాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్ చేస్తాయి. వీటిలోని కుకుర్బిటాసిన్, అమినోయాసిడ్ జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని వీటిమిన్ ఇ, కెరోటినాయిడ్స్ వంటి యాంటీ అక్సిడెంట్లు జుట్టు ఎదుగుదలకు తోడ్పడతాయి. గుమ్మడి గింజల్లోని ఏ, బీ, సీ విటమిన్లు, సెలినియం, మెగ్నీషియం, ఐరన్, క్యాల్షియం, కాపర్, జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**ఒత్తిడి తగ్గిస్తాయి..** పీసీఓఎస్ పేషెంట్స్ ఒత్తిడి, ఆందోళన, మూడ్ స్వింగ్స్‌తో బాధపడుతూ ఉంటారు. గుమ్మడి గింజలు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. గింజల్లోని సెరటోనిన్ అనే పదార్థం యాంటీ డిప్రెసెంట్‌గా పని చేస్తుంది. ఈ గింజలో ట్రిప్టోఫాన్ అనే మూలకం ఉంటుందని, ఇది డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. మీ స్ట్రెస్‌ను తగ్గించి.. మానసికంగా ప్రశాంతంగా ఉంచుతాయి. మొదడు ఒత్తిడి తగ్గి హాయిగా నిద్రపోవాలంటే.. పడుకోవడానికి గంటముందు నాలుగైదు గింజలు తినాలి.

**ఇన్‌ఫెర్టిలిటీ దూరం చేస్తాయి..** పీసీఓఎస్ కారణంగా.. చాలా మంది మహిళలు సంతానలేమితో బాధపడుతూ ఉంటారు. గుమ్మడి గింజల్లో ఫైటోస్టెరాల్స్, జింక్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళలలో హార్మోన్ అసమతుల్యతను దూరం చేసి.. ఇన్‌ఫెర్టిలిటీ సమస్యను పరిష్కరిస్తాయి. పీసీఓఎస్‌తో బాధపడేవారు రోజుకు ఒక స్పూన్ గుమ్మడి గింజలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# లిచీ పండ్లు తింటే.. బరువు తగ్గడమే కాదు.. గుండెకూ మంచిదే..!



సమ్మర్ స్టార్ట్ అయ్యింది. గుచ్చే మండే వేసవి.. చల్లచల్లని పండ్లను కూడా తీసుకొస్తుంది. మామిడిపండ్లు, బొప్పాయిలు, పుచ్చకాయలు, ఆప్రికాట్లు, లీచీ.. చాలా రకాల పండ్లు మార్కెట్లో సందడి చేస్తూ ఉంటాయి. తాజా పండ్లు మన శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి, మనల్ని హైడ్రేటెడ్‌గా, శక్తివంతంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలో లిచీ పండు భారతదేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో విరివిగా లభించే సమ్మర్ ఫ్రూట్. తియ్యగా, జ్యూసీగా ఉండే లిచీ పండ్లను చూస్తేనే తినకుండా ఉండలేం. దీనితో ఐస్‌క్రీమ్‌లు, మాక్‌టాయిల్, జ్యూస్‌లు కూడా తయారు చేస్తాయి. లిచీలో పోషకాలు కూడా మెండుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనిలో విటమిన్ సి, డి, ఫైబర్, మెగ్నీషియం, రైబోఫ్లేవిన్, కాపర్, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..**

లిచిస్‌లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది, సోడియం తక్కువగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడుతుంది. కొలెస్ట్రాల్ కారణంగా హైపర్‌టెన్షన్ ముప్పు పెరుగుతుంది. లిచీలోని పోషకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను కరిగిస్తాయి. దీంతో హైబీపీ కంట్రోల్‌లో ఉంటుంది.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..**

లిచీలో ఉండే విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని పెంచడంలో సహకరిస్తుంది. ఇది తరచుగా తింటే అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండచ్చు. లిచీ పండులో ఉండే ఫ్లేవనాయిడ్స్‌లో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది..**

ఈ సీజన్‌లో చాలామంది కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, మలబద్ధకం వంటి జీర్ణవ్యవస్థ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. లిచీలో పొటాషియం మెండుగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. లిచీ మీ డైట్‌లో చేర్చుకుంటే జీర్ణవ్యవస్థ సమస్యలు దూరం అవుతాయి.

**బరువు తగ్గుతారు..**

లిచీలో ఫైబర్, నీటి శాతం ఎక్కువ.. కొవ్వులు, క్యాలరీలు తక్కువ. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది. మీరు చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా అదుపులో ఉంటారు. దీంతో బరువు కంట్రోల్‌లో ఉంటుంది. లిచీ తింటే ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండచ్చు .

**ఎముకలు బలంగా ఉంటాయి..**

లిచీ పండు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎముకలు బలంగా ఉంటాయి. ఈ పండులో ఉండే మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్, మాంగనీస్.. వంటి మినరల్స్.. మనం తీసుకున్న ఆహారం నుంచి క్యాల్షియంను శరీరం సులభంగా గ్రహించేందుకు తోడ్పడతాయి. దీంతో ఎముకలు స్ట్రాంగ్‌గా మారతాయి.

# ఈ సింపుల్ చిట్కాలు ఫాలో అయితే.. మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయ్..!



కిడ్నీలు.. మన ఓవర్ ఆల్ ఆరోగ్యాన్ని మెయింటేన్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. రక్తం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను ఫిల్టర్ చేస్తాయి. శరీరంలోని అదనపు ద్రవాన్ని మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. రక్తపోటును నియంత్రించడం సహాయపడతాయి. ఎముకల ఆరోగ్యానికి, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి కిడ్నీలు బాధ్యత వహిస్తాయి కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే.. మన శరీరంలో వ్యర్థపదార్థాలు, అదనపు ద్రవాలు పేరుకుపోతాయి. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకుని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటే.. కిడ్నీల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

**శరీరకంగా యాక్టివ్‌గా ఉండండి..**

క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల ముప్పు తగ్గుతుంది. అలాగే, వ్యాయామం చేయడం వల్ల.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది, గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.. ఇవన్నీ కిడ్నీల సమస్యలను నివారించడానికి కీలకమైన అంశాలు. వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్, బ్యాడ్మింటన్ వంటి ఆటలు ఆడినా.. మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.

**బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో ఉంచుకోండి..**

మూత్రపిండాలు దెబ్బతినడానికి మధుమేహం ప్రధాన కారణం. రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండే.. ముత్రపిండాలలోని చిన్నచిన్న రక్తనాళాలు కాలక్రమేణా దెబ్బతీస్తాయి, వాటి పనితీరు తగ్గుతూ ఉంటుంది. . శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, అదనపు ద్రవాలను తొలగించే ప్రకియ నిర్వహించే.. మూత్రపిండాల సామర్థ్యంపై ప్రభావం పడుతుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకుంటే.. కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

**యాంటీబయోటిక్స్ ఎక్కువగా వాడొద్దు..**

యాంటీబయోటిక్స్ ఎక్కువగా వాడితే.. మీ మూత్రపిండాలకు హాని కలుగుతుంది. మీరు డాక్టర్ సలహా మేరకు మాత్రమే యాంటీబయోటిక్స్ వాడాల్సి ఉంటుంది.

**పోషకాహారం తీసుకోండి..**

మనం తీసుకునే ప్రతి ఆహారాలను.. కిడ్నీలు ప్రాసెస్ చేస్తాయి. మనం అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. హైపర్‌టెన్షన్, అధికబరువు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఈ ఆనారోగ్యాల కారణంగా.. మూత్రపిండాలకు హాని కలుగుతుంది. కిడ్నీల ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. పండ్లు, కూరగాయలు, తృణధ్యాలను మీ డైట్‌లో ఎక్కువగా చేర్చుకోండి. ప్రాసెస్ చేసిన ఆహారం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి.

**సరిపడా నీళ్లు తాగండి..**

కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే.. హైడ్రేట్‌గా ఉండటం చాలా అవసరం. నీరు వ్యర్థాలను, అవసరమైన పోషకాలను కిడ్నీల వద్దకు తీసుకువెళ్లడానికి, మూత్రం ద్వారా శరీరం నుంచి వ్యర్థాలను, టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. సరిపడా నీళ్లు తాగకపోతే.. కిడ్నీలలోని చిన్నచిన్న ఫిల్టర్లు మూసుకుపోయి కిడ్నీలో రాళ్లు ఏర్పడి ఇన్‌ఫెక్షన్లకు దారి తీయవచ్చు. దీర్ఘకాలిక నిర్జలీకరణం కాలక్రమేణా మూత్రపిండాల సమస్యకు దారితీస్తుంది. కిడ్నీల ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాల్సి ఉంటుంది.

**ఆల్కహాల్, స్మోకింగ్‌కు దూరంగా ఉండండి..**

మద్యపానం కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది. వాటిని తీవ్రంగా హాని చేస్తుంది. ఆల్కహాల్ ఎక్కువగా తాగితే.. డీహైడ్రేషన్ సమస్య పెరుగుతుంది. దీని కారణంగా మూత్రపిండాలు సరిగ్గా పనిచేయవు. అధిక బరువు, లివర్ సమస్యలు, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. స్మోకింగ్ కిడ్నీ క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. రక్తనాళాలను నాశనం చేస్తుంది, మూత్రపిండాలకు రక్తప్రసరణను తగ్గిస్తుంది.

**రెగ్యులర్ స్క్రీనింగ్..**

కిడ్నీ డ్యామేజ్, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నవారు రెగ్యులర్ కిడ్నీ ఫంక్షన్ టెస్టింగ్ చేయించుకోవడం చాలా ముఖ్యం. 60 ఏళ్లు పైబడిన వారు, మీ కుటుంబ సభ్యులలో ఎవరికైనా కిడ్నీ సమస్యలు ఉంటే, హైపర్‌టెన్షన్, అధిక బరువు, డయాబెటిస్ ఉన్నవారు కిడ్నీ ఫంక్షన్ టెస్టింగ్ టెస్ట్ సంవత్సరానికి ఒకసారైనా చేయించుకోవాలి.

# వేసవిలో ఓ దివ్యౌషధంతో సమానం ఈ జ్యూస్, లాభాలు అన్నీ ఇన్నీ కావు



వేసవిలో బయటి ఉష్ణోగ్రత, అంతర్గత వేడి నుంచి రక్షించుకునేందుకు చాలా పద్ధతులున్నాయి. ఎన్నోరకాల చిట్కాలున్నాయి. ముఖ్యంగా ఒంటికి చలవ చేసేందుకు చాలా మార్గాలున్నాయి. ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన పదార్థాలతో చాలా ప్రయోజనాలున్నాయి.

ప్రస్తుతం మార్కెట్ లో బేల్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. బేల్ ఫ్రూట్‌ని సాధారణంగా సమ్మర్ ఫ్రూట్‌గా పిలుస్తారు. ఈ ఫ్రూట్ స్వభావరీత్యా చలవ చేస్తుంది. అందుకే శరీరానికి చాలా ప్రయోజనకరం. కేవలం ఆరోగ్య ప్రయోజనాలో కాకుండా రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. అందుకే వేసవిలో బేల్ ఫ్రూట్స్ జ్యూస్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. ఇది శరీరానికి ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా ఫిట్ అండ్ స్లిమ్‌గా ఉంచుతుంది. బేల్ ఫ్రూట్ జ్యూస్ తాగడం వల్ల కలిగే లాభాలు పరిశీలిద్దాం..

**1. అధిక రక్తపోటు నియంత్రణ:** అధిక రక్తపోటు రోగులకు బేల్ ఫ్రూట్ జ్యూస్ చాలా మంచిదని ఆయుర్వేద వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో కొలెస్ట్రాల్ నియంత్రించే గుణాలు అత్యధికంగా ఉంటాయి. దాంతో రక్త సరఫరాకు ఏ విధమైన ఇబ్బంది కలగదు. మరోవైపు శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది.

**2. బరువు తగ్గించడం:** బేల్ ఫ్రూట్ తాగడం వల్ల శరీరం బరువు తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో పెద్దమొత్తంలో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడటం, శరీరం మెటబోలిజం వేగవంతం కావడంతో బరువు సహజంగా తగ్గుతుంది. ఈ జ్యూరీస్ తాగడం వల్ల చాలా వరకూ రిలీఫ్ లభిస్తుంది. క్రేవిటీ కూడా తగ్గుతుంది. మలబద్ధకం, కడుపులో బరువుగా ఉండటం వంటి సమస్యలుంటే..ఈ జ్యూస్ తాగడం వల్ల దూరమౌతాయి. అందుకే వేసవిలో బేల్ ఫ్రూట్ జ్యూస్ తప్పనిసరి.

**3. డయాబెటిస్ నియంత్రణ:** బేల్ ఫ్రూట్ జ్యూస్‌తో కలిగే మరో అద్భుతమైన ప్రయోజనం డయాబెటిస్ నియంత్రణ. బ్లడ్ షుగర్ లెవెల్స్ ను నియంత్రిస్తుంది. ఎందుకంటే ఈ ఫ్రూట్ జ్యూస్‌లో పంచదార ఉండదు. అందుకే బ్లడ్ షుగర్ నియంత్రణకు చాలా మంచిది.

**4. ఇమ్యూనిటీ పటిష్టం:** బేల్ ఫ్రూట్ జ్యూస్‌లో పోషకాలు పెద్దమొత్తంలో ఉంటాయి. ఇవి శరీరానికి చలవ అందిస్తాయి. ఇమ్యూనిటీని పటిష్టం చేసేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ బేల్ ఫ్రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తం పరిశుభ్రమౌతుంది.

# వేసవిలో సోంపుతో ఇన్ని ప్రయోజనాలా..?



వేసవిలో చాలామంది బరువు తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. డైటింగ్, వ్యాయామం చేయడం వంటివి చేసినా విఫలమౌతుంటారు. అయితే కిచెన్‌లో లభించే కొన్ని వస్తువులతో అధిక బరువు సమస్యను అద్భుతంగా తగ్గించవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ప్రకృతిలో లభించే కొన్ని రకాల వస్తువుల్లో అద్భుతమైన పోషక గుణాలుంటాయి.

ప్రతి కిచెన్‌లో తప్పకుండా లభించే సోంపు ప్రయోజనాలు అందరికీ తెలిసినవే. సాధారణంగా తిన్నది అరగడానికి సోంపు తింటుంటారు. నోటి దుర్వాసన లేకుండా ఉండేందుకు కూడా చాలామంది సోంపు తీసుకుంటారు. ఇందులో ఉండే విటమిన్లు, కాల్షియం, ఫైబర్, మెగ్నీషియం పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేకూరుస్తాయి. సోంపు స్వభావం చలవచేసేది కావడంతో వేసవిలో సోంపు తరచూ తీసుకుంటే చాలా మంచిది. సోంపు వల్ల శరీరానికి చలవ చేస్తుంది. కడుపులో వేడి ఉంటే తగ్గుతుంది. సోంపు రోజూ తినడం వల్ల ఊహించని చాలా లాభాలున్నాయి.

**అధిక బరువుకు చెక్:** వేసవిలో మీరు బరువు తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తుంటే సోంపు తప్పకుండా వినియోగించాల్సిందే. సోంపు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెటబోలిజంను వేగవంతం చేస్తుంది. ఫలితంగా బరువు తగ్గించేందుకు దోహదమౌతుంది.

సోంపులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పెద్దమొత్తంలో ఉంటాయి. సోంపు తినడం వల్ల ఇమ్యూనిటీ పటిష్టంగా ఉంటుంది. శరీరాన్ని వివిధ రకాల వ్యాధుల్నించి తట్టుకునే శక్తి కలుగుతుంది. ప్రతిరోజూ క్రమం తప్పకుండా భోజనం తరువాత సోంపు తినడం అలవాటు చేసుకోవాలి.

**శరీరానికి చలవ..** వేసవిలో కాలంలో శరీరంలో అంతర్గతంగా, బహిర్గతంగా వేడి పెరిగిపోతుంది. సోంపు రోజూ తినడం వల్ల శరీరానికి చలవ చేస్తుంది. సోంపు స్వభావం చలవ చేసేది కావడం వల్ల బాడీ హీట్ కాకుండా చేస్తుంది. కడుపులో వేడి దూరమౌతుంది. సోంపు రోజూ తినడం వల్ల బాడీ డీటాక్స్ అవుతుంది. రక్తం శు భ్రమౌతుంది.

**జీర్ణక్రియ:** సోంపుని అనాదిగా జీర్ణక్రియ మెరుగ్గా ఉండేందుకు తీసుకుంటుంటారు. తిన్న ఆహారం అరిగేందుకు సోంపు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సోంపును నేరుగా బోజనం తరువాత లేదా ఉదయం పరగడుపున సోంపు మరగబెట్టిన నీళ్ల రూపంలో తీసుకోవచ్చు.



మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్‌ను కలిసి ఇచ్చాపురం స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు ఆహ్వానం పలుకుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్చాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తదితరులు. **శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్)**



నూతనంగా నియమితులైన విశాఖ సీ.పీ త్రివిక్రమ్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసిన గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి **గాజువాక, (విశాఖ సమాచారమ్)**

## జిల్లా వ్యాప్తంగా మొక్క జొన్న కొనుగోలు ప్రారంభం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా రబీ 2022-23 సీజను లో మొక్కజొన్న కొనుగోలుకు నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రబీ 2022-23 సీజను లో సాగు చేసిన మొక్కజొన్న కొనుగోలుకు గాను నమోదు ప్రక్రియ ప్రారంభించుట జరిగినది. క్వింటా మొక్కజొన్న రూ.1962/- గా మద్దతు ధర నిర్ణయించడమైనది. కావున, మొక్కజొన్న సాగుచేసి ఈ - క్రాపు, ఈ - కెవైసి చేయించుకున్న రైతులు తమ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుటకు గాను తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలలో పేర్లను నమోదు చేయించుకోవలెను. తమ పంటను విక్రయించదలచిన రైతులు తప్పనిసరిగా నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పంటను శుభ్రపరచి, జల్లెడ పట్టి సిద్ధం చేసుకోవలెను - ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అగ్నిమాపక వారోత్సవాలు శుక్ర వారం ప్రారంభం అయ్యాయి. రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత ప్రారంభించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్. ఓ యు. సుధాకర రావు, సిబ్బంది ఎ.రమేష్, బి. ప్రసాద రావు, ఎల్. మోహన్ కుమార్, ఎం.చిన్నయ్య, పి.జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహనా వారోత్సవాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అగ్ని ప్రమాదాలపై అవగాహనా, భద్రత వారోత్సవాలను శుక్రవారం స్థానిక ఆర్.టి.సి. ప్రాంగణంలో అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని 14వ తేది నుండి 20వ తేదీ వరకు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నామని పార్వతీపురం అగ్నిమాపక అధికారి యు. సుధాకర రావు అన్నారు. వారోత్సవాలలో భాగంగా ఆయిల్ ట్యాంక్ లు పేలినప్పుడు, ఎలక్ట్రికల్ పరికరాల వల్ల ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్.టి.సి సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శని వారం ఆర్.టి.సి కాంప్లెక్స్ లో నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ పేలినప్పుడు, అధిక ఉష్ణోగ్రతల వల్ల పొలాల్లో గడ్డివాములు కాలిపోవడం సంభవిస్తుందని, అటువంటి అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు గాబరా పడకుండా నియంత్రణ చర్యలు చేపట్టుటకు ఆలోచించాలని అన్నారు. చిన్న చిట్కాలు పాటించి పెద్ద ప్రమాదాలు సులభంగా నియంత్రించ వచ్చని చెప్పారు. వివిధ ప్రమాదాల నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది టి. ఉమా మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో కొత్త ట్విస్ట్ - ఆధారాలను చెరిపివేసిందెవరు...!



వివేకా హత్య కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన అనుచరుడైన ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఉదయ్ రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెల్లడించింది.కడపలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకొచ్చిన ఉదయ్‌కుమార్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించారు న్యాయమూర్తి. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. విచారణ అనంతరం న్యాయమూర్తి అతనికి ఈనెల 26 వరకూ రిమాండ్ విధించారు. రిమాండ్ రిపోర్టులో సీబీఐ పలు అంశాలను ప్రస్తావించింది.

సీబీఐ సేకరించిన గూగుల్ టేక్ ఔట్ లో ఉదయ్ కుమార్‌కి సంబంధించిన వివరాలు ఉండడంతో సీబీఐ ఆయన్ని అదుపులోకి తీసుకుంది. హత్య ప్రదేశంలో ఆధారాలను టాంపర్ చేయటంలో ఉదయ్ తో పాటుగా మరి కొందరి పేర్లను సీబీఐ ప్రస్తావించింది.

వివేక హత్య గురించి ఉదయ్ కుమార్ రెడ్డికి ముందే తెలుసన్నది రిమాండ్ రిపోర్ట్‌లో సీబీఐ పేర్కొంది. ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం కోసం ఉదయ్ కుమార్ రెడ్డిని పలుమార్లు విచారించినా సహకరించలేదని సీబీఐ పేర్కొంది. ఉదయ్ కుమార్ రెడ్డి పారిపోతాడనే అనుమానంతోనే అరెస్ట్ చేయాల్సి వచ్చిందని సీబీఐ రిమాండ్ రిపోర్టులో వివరించింది. ఇదే సమయంలో హత్య జరిగిన రోజున ఏం జరిగిందేనది రిమాండ్ రిపోర్టులో సీబీఐ వెల్లడించింది.

వివేకా హత్య రోజు ఉదయం 4 గంటలకు ఉదయ్ కుమార్ తన ఇంట్లో నుంచి బయటికెళ్లారని చెప్పుకొచ్చింది. హత్యకు గురైన స్థలంలోని ఆధారాలను ఉదయ్ చెరిపేశారనేందుకు సాక్ష్యాలు ఉన్నాయని సీబీఐ పేర్కొంది. వివేకా గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరణకు ఉదయ్ ప్రయత్నించారని వివరించింది.

అవినాష్‌కు శివప్రకాశ్ రెడ్డి ఫోన్‌చేసి వివేకా చనిపోయినట్లు సమాచార మిచ్చారని తెలిపింది. అవినాష్ ఇంట్లో ఉదయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు ఉన్నట్లు గుర్తించామని రిపోర్టులో పేర్కొంది. ఉదయ్‌కుమార్‌ను విచారణ కోసం సీబీఐ కస్టడీ పిటిషన్ వేసింది. మరోవైపు ఉదయ్‌కుమార్ తరపున నోటీసులు తీసుకున్న ఆయన న్యాయవాదులు బెయిల్ మంజూరు చేయాలని మెజిస్ట్రేట్‌ను కోరారు. అయితే సోమవారం కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణ చేస్తామని కోర్టు తెలిపింది.

# పెరుగుతున్న కరోనా ఉధృతి - అలర్ట్ కావాల్సిందే..!!




దేశ వ్యాప్తంగా కరోనా కేసుల ఉధృతి కొనసాగుతోంది. యాక్టివ్ కేసులు సంఖ్య 50 వేలను దాటింది. కొత్తగా 10,753కరోనా కేసులు నమోదయ్యాయి. మరో 27 మంది కరోనాకు బలయ్యారు. కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అలెర్ట్ అయింది. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. పలు రాష్ట్రాలు ఇప్పటికే మాస్క్ ను తప్పనిసరి చేశాయి. కొవిడ్ కారణంగా ఇప్పటివరకు 5 లక్షల 31 వేల 91 మంది మరణించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం శుక్రవారంతో పోలిస్తే కాస్త కేసుల తగ్గాయి. తాజా కేసులతో కలిపి మొత్తం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 53,720కు పెరిగింది. ఢిల్లీలో ఆరు మరణాలు, మహారాష్ట్రలో నాలుగు, రాజస్థాన్‌లో మూడు, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ , ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కటి చొప్పున మరణాలు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.78గా, రికవరీ రేటు 98.69 వద్దగా ఉంది. కేంద్ర మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ ప్రకారం, దేశవ్యాప్తంగా కొవిడ్ -19 వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద ఇప్పటివరకు 220.66 కోట్ల వ్యాక్సిన్ డోస్‌లు అందించినట్లు వెల్లడించింది.

ఇదే సమయంలో కొవిడ్ కేసుల సంఖ్యపై కాన్పూర్ ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ మనీంద్ర అగర్వాల్ కీలక అంశాలు వెల్లడించారు. కోవిడ్ కేసులు మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసారు. మే నెల 15వతేదీ నాటికి కరోనా కేసుల సంఖ్య 50 వేల మార్కుకు చేరుకుంటాయని డాక్టర్ మనీంద్ర అగర్వాల్ శనివారం అంచనా వేశారు. మే నెలలో 50వేల నుంచి 60 వేల కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదవుతాయని ప్రొఫెసర్ వెల్లడించారు.గణిత నమూనా ఆధారంగా తాను అంచనా వేశానని ప్రొఫెసర్ చెప్పారు. ఢిల్లీ, మహారాష్ట్రలో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది. దీంతో పరీక్షల సంఖ్య పెంచాలని కేంద్రం నిర్దేశించింది. కేరళలోనే క్రమేణా కేసుల సంఖ్య పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఎటువంటి ఆందోళన లేదని అధికారులు స్పష్టం చేసారు.

## కోడి కత్తి దాడిని అలిపిరి అటాక్ తో పోల్చిన మంత్రి బొత్స- సంచలన వ్యాఖ్యలు



ఏపీలో వచ్చే ఏడాది ఎన్నికల నేపథ్యంలో రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కుతున్నాయి. గత ఎన్నికల సమయంలో సంచలనం రేపిన రెండు కేసుల్లో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. ఇందులో ఒకటి వివేకా హత్య కాగా, మరొకటి వైఎస్ జగన్ పై కోడి కత్తి దాడి. ఈ రెండు కేసులతో గత ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందిన వైసీపీపై ఇప్పుడు టీడీపీ విమర్శలు ఎక్కుపెడుతోంది. దీంతో వైసీపీ నేతలు వాటికి కౌంటర్లు ఇవ్వడం మొదలుపెట్టారు.

వైఎస్ జగన్ పై జరిగిన కోడికత్తి దాడిపై టీడీపీ చేస్తున్న విమర్శల్ని మంత్రి బొత్స ఇవాళ తప్పుబట్టారు. విశాఖ ఎయిర్ పోర్టులో జగన్ పై జరిగిన దాడి వాస్తవమని తెలిపారు. కోడికత్తి కేసులో ఎన్ఐఏ రిపోర్టును కొన్ని మీడియా సంస్థలు వక్రీకరిస్తున్నాయని బొత్స మండిపడ్డారు. జగన్ తనపై దాడి చేయించుకున్నారన్న భావన కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నదే వైసీపీ డిమాండ్ అన్నారు.

అంతటితో ఆగకుండా టీడీపీ అధినేత చంద్రబాబుపై 2004లో జరిగిన అలిపిరి బాంబు దాడి వ్యవహారాన్ని బొత్స కెలికారు.అలిపిరిలో మాజీ సీఎం చంద్రబాబుపై నక్సల్స్ దాడి చేశారని... అది కూడా రాజకీయ లబ్దికోసం బాబు చేయించుకున్నాడా అని ప్రశ్నించారు. జగన్ పై కోడికత్తి దాడికి పాల్పడిన శ్రీనివాస్ ఏ ఉద్దేశ్యంతో చేసాడో తెలియాలన్నారు. ఎన్ఐఏ రిపోర్ట్‌లో ఏముందో విపక్షాలకు ఎలా తెలిసిందని బొత్స ప్రశ్నించారు.

మరోవైపు కోడి కత్తి కేసులో ఎన్ఐఏ చెప్పేది వేరు, విపక్షాలు చెప్పేది వేరని వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, బొత్స మేనల్లుడు కూడా అయిన చిన్న శ్రీను ఆరోపించారు. చంద్రబాబుపై అలిపిరి ఘటనను ఎలా చూడాలని ప్రశ్నించారు.అలిపిరి ఘటన సానుభూతి కోసమేనా అని ఆయన ప్రశ్నించారు. జగన్ పై దాడి కేసులో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ఎన్ఏఐఏ మీకు చెప్పిందా అని అడిగారు. నిందితుడు టీడీపీ సానుభూతి పరుడు కాదా, అలిపిరి ఘటన రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు చేయించుకున్నారా అని బొత్స ప్రశ్నించారు.

# కోవిడ్ పరీక్షలు పెంచాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాల్లో కోవిడ్ పరీక్షలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రక్త హీనత నివారణకు క్షేత్ర స్థాయి గ్రామ, వార్డు సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రోజుకు కనీసం ఐదు వేల వరకు కోవిడ్ పరీక్షలు చేయాలని ఆయన సూచించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు వందల పరీక్షలు చేయాలని ఆదేశించారు. మాస్క్ లను ధరించడంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. సిడి, ఎన్ సిడి సర్వేలో వచ్చిన హైపర్ టెన్షన్, మధుమేహం తదితర కేసులపై ఫ్యామిలీ డాక్టరు వైద్య శిబిరాలలో దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లో, ఉపాధి హామీ ప్రదేశాల్లో తాగు నీటి ఏర్పాట్లు ఉండాలని ఆయన సూచించారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.టి. జగన్మోహన రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# వారణాసి పుష్కరాల ప్రత్యేక రైలుకు విజయనగరం జిల్లాలో హాల్టులు



**విజయనగరం:** విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ కృషి ఫలించింది. ఆయన రాసిన లేఖకు రైల్వే ఉన్నతాధికారులు స్పందిస్తూ, కాశీ ప్రత్యేక రైలుకు జిల్లాలో హాల్టులు కల్పించారు. ఎంపి చంద్రశేఖర్, ఇతర ఉత్తరాంధ్ర నేతల కృషితో ఇటీవలే విశాఖపట్నం నుంచి నేరుగా కాశీ వెళ్లేందుకు ప్రత్యేక రైలును వేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రైలుకు విజయనగరం, మన్యం జిల్లాల్లో హాల్టులు కేటాయించకపోవడంతో, ఈ ప్రాంత ప్రజలు నిరాశకు గురయ్యారు. విశాఖపట్నంలో బయలుదేరే ఈ రైలు ఈ రెండు జిల్లాలను దాటుకొని, ఒడిషాలోని రాయగడలో మాత్రమే తొలుత హాల్టు కేటాయించారు. దీంతో ఈ రైలు ఎక్కాలంటే విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు విశాఖపట్నం లేదా రాయగడ వెళ్లాల్సి వచ్చేది. ఈ విషయం ఎంపి బెల్లాన దృష్టికి రావడంతో, ఆయన రైల్వే బోర్డు ఛైర్మన్ అనిల్‌కుమార్ లహోటికి లేఖ రాస్తూ, జిల్లాలో హాల్టులు కేటాయించాలని కోరారు. దీంతో రైల్వే అధికారులు స్పందించి కొత్తవలస, విజయనగరం, బొబ్బిలిలో హాల్టులు కేటాయించారు. అలాగే అరకు ఎంపి గొడ్డేటి మాధవి కూడా లేఖ రాయడంతో, పార్వతీపురంలో కూడా ఈ రైలుకు హాల్టు కేటాయించారు. రెండు జిల్లాల్లో విశాఖపట్నం-బెనారస్ రైలుకు హాల్టులు కేటాయిస్తున్నట్లు శుక్రవారం సాయంత్రం రైల్వే అధికారులు ఉత్తర్వులు పంపించడంతో, ఎంపిలు చంద్రశేఖర్, మాధవి, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నేరుగా కాశీ వెళ్లేందుకు, ముఖ్యంగా గంగా పుష్కరాలు జరుగుతున్న ఈ సమయంలో ఉత్తరాంధ్ర ప్రజలకు ఈ ప్రత్యేక రైలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపి బెల్లాన కోరారు.

**ప్రత్యేక రైళ్లు ఇవే**

కాశీ వెళ్లేందుకు 08588 నంబరు గల ఈ ప్రత్యేక రైలు ఈ నెల 19 నుంచి మే నెల 17 వరకు ప్రతీ బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 4.30 గంటలకు బెనారస్ చేరుతుంది.. అలాగే ఈనెల 20వ తేదీ నుంచి మే 18 వరకు, ప్రతీ గురువారం 08587 నంబరు గల ఈ ప్రత్యేక రైలు బెనారస్‌లో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి, శుక్రవారం రాత్రి 8.30 గంటలకు విశాఖపట్నం చేరుతుంది. ఈ రైళ్లు ఉమ్మడి జిల్లాలో కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురంలో ఆగుతాయి.

# పార్వతీపురం మన్యం జిల్లా ప్రశాంతతకు మారుపేరు కావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ప్రశాంతతకు మారుపేరు కావాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ పాటిల్ ను శనివారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, బంటు శిరీష్, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, రౌతు బాలాజీ నాయుడు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని లా అండ్ ఆర్డర్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక ప్రాంతం ఒడిశా కు సరిహద్దుగా ఉండటం వలన నాటు సారా, గంజాయి రవాణా జరుగుతోందన్నారు. దానిని అరికట్టాలని కోరారు. నాటుసారా గంజాయికి అలవాటు పడినవారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. జిల్లాలో వేసవి వచ్చిందంటే రోడ్డు ప్రమాదాలు అధికంగా ఉంటాయని రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పార్వతీపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని దానిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, దొంగతనాలు, కబ్జాలను అరికట్టాలన్నారు. జిల్లాలో గొడవలు, అల్లర్లు లేకుండా చూడాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో, కళాశాలల ప్రాంగణాల్లో ఆకతాయుల ఆగడాలను అరికట్టాలన్నారు. చీకటి పడ్డాక ఊరి పొలిమేరల్లో మందుబాబుల ఆగడాలను నియంత్రించాలన్నారు. దొంగతనాలపై దృష్టి సారించాలన్నారు. మహిళల మెడలో చైన్ల దొంగతనాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఆయా సమస్యలపై దృష్టి సారించి లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించి, పార్వతీపురం మన్యం జిల్లాను ప్రశాంతతకు మారుపేరుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆయా సమస్యలపై దృష్టి సారించి తగు చర్యలు చేపడతామన్నారు.

# గొల్ల వీధి వాసులలో వోల్టేజ్ సమస్య పరిష్కరించిన మంత్రి అమర్ నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ లో వోల్టేజ్ కారణంగా చాలా కాలంగా సమస్యలను ఎదుర్కొంటున్న గొల్ల వీధి ప్రజలకు మంత్రి అమర్నాథ్ నూతనంగా 100 కేవి ట్రాన్సాఫ్రరం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించడంతో ఆ ప్రాంత వాసులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ 84 వార్డు గొల్ల వీధిలో ఎంతోకాలంగా లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఆ సమస్యను రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ కార్యాలయం అధికారులతో చర్చించి కొత్త ట్రాన్స్ పారం ఏర్పాటు చేసినందుకు మంత్రి అమర్నాథ్ కు 84ఇంచార్జ్, వైఎస్సార్సీపీ పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ కృతజ్ఞతలు తెలియజేశారు, గతంలో 40 కె.వి ట్రాన్స్ పారం బదులు కొత్త 100 కె.వి ట్రాన్స్ పారం ని బిగించి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ ఎం శ్రీనివాసులు,

మొగలపల్లి రవితేజ, ఉమ్మిని పైడిరాజు, వాయుబోయిన నాగు, మంత్రి మాధవరావు, వాసు ,పేరపు రాంబాబు, పూడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికఆహారం పూర్తి స్థాయిలో అందేటట్లు అంగన్వాడీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం/మక్కువ, (విశాఖ సమాచారమ్):** గర్భిణీలు, చిన్నారులు, బాలింతలు లో రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన వెంకటబైరిపురం, కొయ్యానపేట గ్రామాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సిరప్స్ లభ్యత వివరాలను పరిశీలించి వాటి వినియోగం పై సిబ్బందిని ఆరా తీశారు. గర్భిణీలకు భోజనం తర్వాత క్రమం తప్పకుండా ఐరన్ మాత్ర వేయించాలని, ఆరు నెలల నుండి ఐదు సం. లోపు పిల్లలకు వారానికి రెండు సార్లు ఐరన్ సిరప్ తప్పకుండా వేయించాలని, అదేవిధంగా గర్భిణీలకు,పిల్లలకు కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారం పూర్తి స్థాయిలో వినియోగించడం పై దృష్టి పెట్టాలని అంగన్వాడీ సిబ్బందికి, వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఇవన్నీ రక్తహీనత నివారణకు దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా వ్యాధినిరోధక టీకాలు షెడ్యూలు ప్రకారం వేయాలన్నారు. డ్రాప్ ఔట్ , లెఫ్ట్ ఔట్ పిల్లలను గుర్తించి టీకా పడేలా దృష్టి సారించాలన్నారు. పిల్లల, గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలన్నారు.

తదుపరి ఆయన పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. సామ్, మామ్ గా గుర్తించిన పిల్లలను జిల్లా ఆసుపత్రిలో ఎస్ ఆర్ సి కేంద్రాల్లో అడ్మిట్ చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పై డిఐఒ జగన్మోహనరావు అవగాహన కల్పించారు.

అనంతరం ఆయన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసి ఒపి నిర్వహణ రికార్డులు పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యల తో అక్కడకు వచ్చిన వారితో మాట్లాడి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డి.కిరణ్ కుమార్ రెడ్డి, సిహెచ్ఒ పి.శకుంతలమ్మ , వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోర్టు నిర్మాణంతో జిల్లాకు మరింత అభివృద్ధి




**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి ఊతం ఇచ్చేందుకు వీలుగా భావనపాడు పోర్టు నిర్మాణం చేపట్టనున్నామని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆనందమయి ఫంక్షన్ హాల్ లో, ఈ నెల 19న భావనపాడు పోర్టు పనులకు శంకుస్థాపన చేసేందుకు, అలానే గొట్టా బ్యారేజ్ వద్ద ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల ప్రారంభానికి జిల్లాకు సీఎం జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్ల గురించి, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసాదరావు మాట్లాడుతూ.. భావనపాడు పోర్టు కి ఉన్న సౌకర్యాలు ఏమిటంటే.. 2.5 కిలోమీటర్ల దూరంలో ఎన్.హెచ్.16 రోడ్ కనెక్టివిటీ ఉంది అని, ఏడు కిలోమీటర్ల దూరంలో చెన్నై - కోల్ కతా రైలు మార్గం అందుబాటులో ఉందని చెప్పారు. అలానే విశాఖపట్నం నగరానికి కేవలం 80 నాటికల్ మెయిల్స్ దూరంలో ఈశాన్య దిశగా ఉందని అన్నారు. ఈ పోర్టు వలన జిల్లాలోని సామాజిక ఆర్థిక పరిస్థితులు ప్రభావితం అవుతాయని చెప్పారు. పోర్టు వలన పౌర సముదాయాలు సమకూరుతాయన్నారు. డైరెక్ట్ ,ఇన్ డైరెక్ట్ ఎంప్లాయ్మెంట్ వలన ప్రజలకు ఆదాయం పెరిగి, కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఉద్యోగాలు వచ్చి ఆదాయం పెరగడం వలన ఆర్థిక స్వాలంబన లభిస్తుంది అని చెప్పారు.

అభివృద్ధి లేదు లేదు అని పదే పదే విపక్షాల ప్రచారం చేస్తున్నాయని, దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. ఇవాళ మనం మాట్లాడకపోతే తప్పు చేసినవారమవుతామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో ఇచ్ఛాపురం మొదలుకుని రణ స్థలం వరకూ వివిధ రూపాల్లో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఇచ్ఛాపురంలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు, పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు, అలానే టెక్కలిలో ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనుల పూర్తికి నిధుల కేటాయింపు, పాతపట్నం పరిధిలో గొట్టా బ్యారేజీ వద్ద 19 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా ఎత్తి పోతల పథకానికి రూపకల్పన చేసిన వైనం.. ఇవన్నీ కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఇవేవీ గతంలో లేవని కానీ జగన్ అధికారంలోకి వచ్చాక నాగావళితో పాటు వంశధార నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న సదుద్దేశంలో సాగునీటి పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో సంబంధిత షెడ్యూల్ ప్రకారం వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ప్రాంతీయ అసమానతలు నివారిస్తూ ఇవాళ అభివృద్ధి పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

భావనపాడు పోర్టు నిర్మాణంతో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విపక్షాల ఆరోపణలు కానీ విష ప్రచారాన్ని కానీ తిప్పి కొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. భావన పాడుతో పాటే వంశధార ఫేజ్ 2 కు అనుకుని గొట్టా బ్యారేజ్ వద్ద ఏర్పాటుచేయనున్న ఎత్తిపోతల పథకం ద్వారా ఉద్దానం వరకూ నీరు అందిస్తామని, ఉపరితల జలాలు అందించడం ద్వారా ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు.

గతంలో ఒడిశాతో తగాదాలు ఉన్నాయి అని నేరడి బ్యారేజీ పనులు ముందుకు పోలేదని, ఇందుకు ప్రత్యామ్నాయంగా ఆయుకట్టు స్థిరీకరణకు తాము చేపడుతున్న ఎత్తిపోతల పథకం అన్నది సద్వినియోగం అయితే రెండున్నర లక్షల ఎకరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. అలానే మిగతా అభివృద్ధి పనులకు సంబంధించి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితోనే ఉన్నారు అని, ఆయనకు ఉత్తరాంధ్ర అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉందని అన్నారు.

# ఏపీ జేఏసి అమరావతి ఉద్యమానికి ఏఐటీయూసీ మద్దతు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీ జేఏసీఅమరావతి ఉద్యమానికి ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతిచ్చింది. ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం దశలవారీగా చేపట్టిన ఉద్యమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల ఉద్యమానికి తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్షంగాను పాల్గొంటామని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ హామీ ఇచ్చారు.

స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన ఆందోళనలోను, ర్యాలీలలోను ఏఐటీయూసీ, ప్రత్యక్షంగా పాల్గొందని గుర్తుచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక నిర్ణయాల్ని ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. వాటిని ఐక్య ఉద్యమాల ద్వారా ప్రతి సంఘటించాలని, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలలో ఏఐటీయూసీ శ్రేణులను ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో ఏఐటీయూసీ అగ్రభాగాన ఉంటుందని, ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలనిడిమాండ్ చేశారు. సమావేశం లో ఏఐటీయూసీ నాయకులు బండారు. వెంకటేష్, పిన్నింటి. రాజు,సి. హెచ్.నాయుడు, హరీష్, జగదీష్ పాల్గొన్నారు.




# బుద్ధునికి ప్రత్యేక పూజలు చేసిన బాంతేజి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మణిహారము పురాతన బౌద్ధారామం శంకరం లో గల బొజ్జన్న కొండకు ప్రముఖ బౌద్ధ భిక్షువు వెనరబుల్ ఆయుపాల్ మహా థేరో భాంతేజీ ( బర్మా దేశం) విచ్చేసి కొండపై గల,గుహ లోపల " బౌద్ధ స్తూపం " వద్ద క్యాండీల్స్ వెలిగించి,బౌద్ధ పతాకం ,బుద్దుని విగ్రహంలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం బొజ్జన్న కొండ పై గల బుద్ధుని విగ్రహాలను,శిల్ప కళా నైపుణ్యంలను,చూసి తన ఆనందాన్ని వ్యక్త పరచి ఈ బొజ్జన్న కొండ విశిష్టత,చరిత్రలను అడిగి తెలుసుకున్నారు..

ఆయుపాల్ మహా థే రో ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఇంతటి ప్రాచీన చరిత్రాత్మక బౌద్ధ క్షేత్రం శిధిలమైపోవటం కొంత బాధాకరమైన విషయమని త్వరలో ఈ బౌద్ధారామాన్ని అభివృద్ధి పరచిఒక గొప్ప బౌద్ధ పర్యాటక కేంద్రం గా తీర్చి దిద్దాలని ఇరు ప్రభుత్వాలకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు,జిల్లా కలెక్టరు వారికి,రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు..

ఈ కార్యక్రమము లో స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ ,కల్చ రల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము, విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్,బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు నేలపూడి బాల రాజు గారు,బోర లోకేశ్వర రావు,పల్లా బాబూజీ, వి.దేముడు బొజ్జన్న కొండ సందర్శకులు పాల్గొన్నారు.

# పిఠాపురం లో జై భీమ్ నూతన ఆటో యూనియన్



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ నూతన ఆటో యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం యూనియన్ ప్రారంభోత్సవ సందర్భంగా చలివేంద్ర ఏర్పాటుచేసి ప్రయాణికులకు బాటసారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు ఈ యూనియన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు పశ్చిమల్ల అప్పలరాజు,బోను దేవా, పెదపాటి రాజేష్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488